జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 15 సంచిక 180 విశాఖపట్నం బుధవారం 01 మార్చి 2023 8 పేజీలు వెల : 5.00


## నాలుగేళ్లలో ఒక్కో రైతుకు..

# రూ.54వేలు అందజేశాం..: జగన్

తెనాలి: ఏటీ ఒక్కో రైతుకు రూ.13,500ల చొప్పున నాలుగేళ్లలో రూ.54వేలు రైతులకు అందజేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. వరుసగా నాలుగో ఏడాది మూడో విడత వైయస్ఆర్ రైతుభరోసా సాయాన్ని రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. ఈ ఏడాది మూడో విడతగా 51.12 లక్షల మందికి రూ.1,090.76 కోట్లను సీఎం వైయస్ జగన్ మంగళవారం తెనాలి మార్కెట్‌యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో నేరుగా వారి ఖాతాల్లోకి జమచేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో సీఎం జగన్ మాట్లాడుతూ రైతులకు ఏటా రూ.12,500 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వగా, అంతకంటే మిన్నగా ఏటా రూ.13,500 చొప్పున అందిస్తున్నామన్నారు. వరుసగా నాలుగో ఏడాదిలో కూడా ఇప్పటికే రెండు విడతల్లో రూ.11,500 సాయం అందించామన్నారు. మూడో విడతగా ఒక్కొక్కరికి మరో రూ.2వేల చొప్పున 51.12 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,090.76 కోట్లను జమచేశామన్నారు. అదేవిధంగా 2022 డిసెంబర్‌లో మాండూస్ తుపాన్ ప్రభావంతో నష్టపోయిన 91,237 మంది వ్యవసాయ, ఉద్యాన రైతన్నలకూ రూ.76.99 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తాన్ని రబీ సీజన్ ముగియక ముందే వారి ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. ఈ మొత్తంతో కలిపి ఇప్పటివరకు 22.22 లక్షల మంది రైతన్నలకు రూ.1,911.78 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అందించామన్నారు. ఇలా గడిచిన మూడేళ్ల తొమ్మిది నెలల్లో రైతులకు మొత్తం మీద నేరుగా రూ.1,45,751 కోట్ల లబ్ధిని చేకూర్చామని సీఎం జగన్ తెలిపారు.

**175 సీట్లలో గెలిచే దమ్ముందా.. చంద్రబాబు, పవన్ కు జగన్ సవాల్..**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో పోటీ చేయాలి.. 175 స్థానాల్లో పోటీచేసి గెలిచే ధైర్యం ఉందా ? అంటూ ఓ రేంజ్ లో సవాల్ చేశారు సీఎం వైఎస్ జగన్. గుంటూరు జిల్లా తెనాలి నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో



సీఎం జగన్ మాట్లాడుతూ చంద్రబాబుపై సీఎం జగన్ హాట్ కామెంట్స్ చేశారు. కరువుకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా కరువు కచ్చితంగా వస్తుందని తెలిపారు. గతంలో వైఎస్సార్ పాలన లో కూడా సమృద్ధి గా వర్షాలు పడేవి రైతులు సుభిక్షంగా ఉన్నారని మంచి మనసుతో పరిపాలన చేస్తే దేవుడు కూడా కరుణిస్తాడని చురకలు అంటించారు. కుప్పంతో సహా రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగాయని 2014 నుండి 19 వరకు కరువు తాండవించేదన్నారు జగన్. మనది రైతన్నల ప్రభుత్వమని, చంద్రబాబుది పెత్తందారుల పార్టీ అని జగన్ అన్నారు.



## మంత్రి పదవులకు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ రాజీనామా..

**ఆమోదించిన కేజ్రీవాల్**

ఢిల్లీ :ఉప ముఖ్యమంత్రి పదవికి మనీష్ సిసోడియా మంగళవారం రాజీనామా చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ ఆయనను ఆదివారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణకు స్వీకరించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సిసోడియాకు సూచిస్తూ.. పిటిషన్‌ను తిరస్కరించింది. మరో వైపు సిసోడియాతో పాటు సత్యేందర్ జైన్ సైతం రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన మనీలాండింగ్ కేసులో జైలులో ఉన్నారు. ఇద్దరు మంత్రుల రాజీనామాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమోదించారు.

## రాజస్థాన్‌లో దారుణం..

**ఆస్పత్రిలో తల్లి పక్కలోంచి పసికందును ఎత్తుకెళ్లి చంపిన వీధి కుక్క**

జైపూర్: రాజస్థాన్‌లో దారుణం జరిగింది. ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లి పక్కనే నిద్రిస్తున్న నెల రోజుల పసికందును వీధి కుక్క ఎత్తుకెళ్లి కొరికి చంపేసింది. సోమవారం రాత్రి సిరోహి జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మహేంద్ర మీనా అనే వ్యక్తి సిలికోసిస్ వ్యాధికి చికిత్స కోసం సిరోహి జిల్లా ఆస్పత్రిలోని టీబీ వార్డులో అడ్మిట్ అయ్యాడు.అతనికి అటెండెంట్‌గా ఉండటం కోసం మహేంద్ర మీనా భార్య రేఖ.. చిన్నవాళ్లైన తన ముగ్గురు పిల్లలతో కలిసి ఆస్పత్రికి వచ్చింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి కూడా ఎప్పటిలాగే తన ముగ్గురు పిల్లలను పక్కలో వేసుకుని రేఖ నిద్రలోకి జారుకుంది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రెండు వీధి కుక్కలు వార్డులోకి ప్రవేశించాయి. అందులో ఒక కుక్క రేఖ నెల రోజుల బిడ్డను నోట కరుచుకుని ఎత్తుకుపోయింది. అందుకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.అయితే, బిడ్డను కుక్క ఎత్తుకెళ్లిన కాసేపటికి మెళుకువ వచ్చిన రేఖ తన బిడ్డ లేదని గుర్తించి ఆస్పత్రి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లింది. దాంతో ఆ పసికందు కోసం అంతా గాలించగా ఆస్పత్రి ఆవరణలో విగతజీవిగా పడివుంది. కుక్క ఆ పసికందు శరీర భాగాలను ఛిద్రం చేసింది. దాంతో ఆస్పత్రి సిబ్బంది ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, ఆస్పత్రి సిబ్బందితో కలిసి పసికందు మృతదేహాన్ని ఖననం చేశారు.కాగా, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఆస్పత్రి సిబ్బంది, పోలీసులు తన బిడ్డను ఖననం చేశారని మహేంద్ర మీనా ఆరోపించాడు.

## ఏపీకి మంచి జరిగే అవకాశం ఉంది: ఉండవల్లి అరుణ్ కుమార్


- విభజన చట్టం కేసులో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయడం శుభ పరిణామం
- అఫిడవిట్ వేయమని గతంలో చంద్రబాబుకు చెప్పాను
- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటిలో న్యాయం జరుగుతుంది



**అమరావతి, :** ఏపీ విభజన చట్టం కేసులో సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేయడం శుభ పరిణామమని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఈ అఫిడవిట్ కారణంగా ఏపీకి మంచి జరిగే అవకాశం ఉందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేకహోదా సహా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటిలో న్యాయం జరుగుతుందని అన్నారు. తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన విద్యుత్ బకాయిల అంశాన్ని కూడా ప్రభుత్వం అఫిడవిట్ లో పొందుపరిచిందని చెప్పారు. ఇదే విధంగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఫైల్ చేయాలని గతంలో చంద్రబాబుకు చెప్పానని... చేస్తానని చెప్పిన ఆయన చేయలేదని అన్నారు. అఫిడవిట్ లో ఉన్న అంశాలన్నింటినీ ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు. ఈ కేసు విచారణ ఏప్రిల్ 11న జరుగుతుందని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## చెన్నై ఆసుపత్రిలో చేరిన ప్రధాని మోదీ సోదరుడు

కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్న ప్రహ్లాద్ మోదీ
చికిత్స కోసం అపోలో ఆసుపత్రిలో చేరిక
కుటుంబ సభ్యులతో కలసి తమిళనాడులో ఆధ్యాత్మిక పర్యటన



**చెన్నై** ప్రధాని నరేంద్ర మోదీ తమ్ముడు ప్రహ్లాద్ మోదీ చెన్నైలోని అపోలో హాస్పిటల్ లో చేరారు. ప్రహ్లాద్ మోదీ కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్టు తెలిసింది. దీనికి చికిత్స తీసుకునేందుకే ఆయన ఆసుపత్రిలో చేరినట్టు సమాచారం. తమిళనాడులోని కన్యాకుమారి, మధురై, రామేశ్వరం తదితర ఆధ్యాత్మిక ప్రాంతాల పర్యటనకు ప్రహ్లాద్ మోదీ కుటుంబ సభ్యులతో కలసి వెళ్లినట్టు తెలిసింది. దామోదర్ దాస్ ముల్ చంద్ మోదీ, హీరాబెన్ దంపతులకు నాలుగో సంతానమే ప్రహ్లాద్ మోదీ. అహ్మదాబాద్ లో ఓ గ్రోసరీ స్టోర్, టైర్ షోరూమ్ నిర్వహిస్తున్నారు. గత డిసెంబర్ 27న కర్ణాటకలోని మైసూర్ సమీపంలో ప్రహ్లాద్ మోదీ ప్రమాదానికి గురయ్యారు. కుటుంబ సభ్యులతో కలసి బందీపూర్ నుంచి మైసూర్ వెళుతుండగా ఆయన కారు ప్రమాదానికి గురైంది. ఆల్ ఇండియా ఫెయిర్ ప్రైజ్ షాప్ డీలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా కూడా ఆయన వ్యవహరిస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ స్వతంత్ర అభ్యర్థి ముసుగులో పోటీ చేస్తోంది: మంత్రి అప్పలరాజు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐదు చోట్లవైసీపీ ఏకగ్రీవం
- శ్రీకాకుళంలో ఎదురుదెబ్బ
- బరిలో నిలిచిన స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణ



**అమరావతి,** ఏపీ లో మరికొన్నిరోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వైసీపీ అగ్రనేతలు శ్రీకాకుళంలో అత్యవసర విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ, శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉన్నారని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థి ముసుగులో టీడీపీ పోటీ చేస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఇప్పటికే ఐదు చోట్ల ఏకగ్రీవం చేసుకోగా, శ్రీకాకుళంలో వారి ఏకగ్రీవం ఆశలకు స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణ అడ్డుతగిలారు. టీడీపీ తరపున అభ్యర్థి ఎవరూ బరిలో లేకపోయినా, స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండడంతో శ్రీకాకుళంలో ఎన్నిక తప్పడంలేదు. ఈ నేపథ్యంలోనే మంత్రి సీదిరి అప్పలరాజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రాయబారాలకు కూడా వీల్లేకుండా ఆనెపు రామకృష్ణ ఫోన్ స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. ఇక, నేటి విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, ఓటర్లందరూ డివిజన్ కేంద్రాలకు ఒకరోజు ముందే చేరాలని సూచించారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా చేయాలనుకుంటున్నామని వివరించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పందిస్తూ, యాదవులకు సముచిత స్థానం కల్పించిన వ్యక్తి సీఎం జగన్ అని పేర్కొన్నారు. తూర్పు కాపు కులాలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. తూర్పు కాపు పేరుతో ట్రాప్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రలోభాలకు లొంగి ఎవరైనా వ్యతిరేకంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తామని ధర్మాన హెచ్చరించారు. ఉత్తరాంధ్ర ప్రాంత వైసీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, క్లిష్ట పరిస్థితి ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. బీసీలకు న్యాయం చేస్తున్న వ్యక్తి జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. మహిళలకు రాజ్యాధికారం ఇవ్వాలన్నదే జగన్ ఆశయం అని స్పష్టం చేశారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## దండం పెడతాం పనిచేసి పెట్టండి.. బాపట్ల తాసిల్దార్ ఆఫీస్ పరిస్థితి



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 28:రెవిన్యూ కార్యాలయం అంటే ప్రజలకు దేవాలయం లాంటిది అటువంటి దేవాలయం లాంటి రెవిన్యూ కార్యాలయంలో ప్రజలకు సకాలంలో సేవలు అందక కాళ్ళు ఆరిగేలా తిరుగుతున్నారు. బాపట్ల మండలంలో మొన్నటి వరకు పనిచేసిన తాసిల్దారులు కార్యాలయంకు వచ్చే ప్రజల సమస్యలు తెలుసుకుని సత్వరమే సమస్యలు పరిష్కరించి రెవెన్యూ శాఖపై నమ్మకం పెరిగేలా చేశారు. ఇటీవల కాలంలో బాపట్ల మండలం కు నూతనంగా వచ్చిన తహసిల్దార్ మరొక శాఖ నుండి రెవిన్యూ శాఖలో డిప్యూటేషన్ పై పనిచేయడంతో సంతకం పెట్టాలంటే నెల రోజుల పాటు ఆలోచించి పెడుతున్న వైనం బాపట్లలో కనిపిస్తుంది. ప్రతిరోజు కార్యాలయంకు వందలాది మంది ప్రజలు వచ్చి సంతకాలు కోసం కార్యాలయ సిబ్బందిని బతిమిలాడి పని కాకపోవడంతో వెనుతురిగి వెళుతున్నారు. ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తులకు రెవెన్యూ కార్యాలయం నుండి ఆమోదం రాకపోవడంతో ప్రజలు వీఆర్వోలను తమ పని చేసి పెట్టండి అని అడుగుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన మా పని ఉందని వీఆర్వోలు ప్రజలకు సమాధానం చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది.ఎది ఏమైనా బాపట్ల తహశీల్దార్ కార్యాలయం అంటేనే వామ్మో ఆ కార్యలయమా అని నోరు వెళ్ళబేడుతున్నారు.ఉన్నతాధికారి అయిన ఆర్డీవో కు ఫిర్యాదు చేయడానికి చరవాణి ద్వారా చేస్తున్న ఆయన కూడా స్పందించం లేదని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజలకు సత్వరమే రెవిన్యూ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ వకుల్



బాపట్ల జిల్లా ప్రజా పాలన ఫిబ్రవరి 28జిందాల్స్ట్రాంగ్ రూమ్ మరియు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన:జిల్లా ఎస్పి.ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము:జిల్లా ఎస్పీ వకులు జిందాల్ ఐపిఎస్



**బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల నందు నూతన బాపట్ల జిల్లాకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా చెన్నకేశవుల రమేష్ బాబు , ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రసాద్ గారు , ఆర్థిక కార్యదర్శిగా పనిశర్మ గారు, మహిళా కార్యదర్శిగా సునీత గారు, గౌరవ అధ్యక్షులుగా యార్లగడ్డ శ్రీకృష్ణ గారిని ఎన్నుకొనడం జరిగింది.**





నేషనల్ సైన్స్డే ప్రోగ్రాంను గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం లో సేకురూ జడ్పీ హైస్కూల్ నందు జరిగినాయి... H.M. K.S. ప్రసాద్,గురజాల. శ్రీనివాసరావు,పి.కోటేశ్వరరావు,పి. బాబ్జీ,మేకల.సుబ్బారావు, ఎ.నరేంద్ర,పి.వసంత లక్ష్మి,కె. కళ్యాణి,డి. శ్రీనివాసరావు,కె.రాదా,ఎం.సరోజినీ, బాల బాలికలు పాలుగున్నారు. ముందుగా సివివి. రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాల బాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించారు.సైన్స్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసి వివిధ అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గురజాల.శ్రీనివాసరావు స్పాన్సర్ చేసి, గెస్ట్ ద్వారా పంపిణీ చేసినారు.

## మండలంలో జోరుగా జనసేన 3వ విడత క్రియాశీలక సభ్యత్వాలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించాలనే మంచి ఆలోచనతో దేశంలో ఎక్కడ లేని విధంగా పార్టీ సభ్యత్వం కలిగిన వ్యక్తికి భద్రమైన భవితవ్యం కోసం జనసేన పార్టీ కృషి చేస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు ఉలిసి అయిరాజ్ అన్నారు.కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలో సభ్యత్వాలు గత రెండు విడతలకన్నా ఈసారి మరింత ఎక్కువగాను, మరి ముఖ్యంగా తన గోనెడ గ్రామంలోను మరియు నియోజకవర్గమంతా ఈసారి అధిక మొత్తంలో సభ్యత్వాలు జరుగుతున్నాయని జనసేనపార్టీ ప్రజల మన్నలు పొందుతూ గ్రామ స్థాయిలో కూడా పార్టీ అభివృద్ధి చెందుతుందని చెప్పడానికి ఇదే నిదర్శమని కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు కూడా నియోజకవర్గ మొత్తం మీద ఎక్కువ సభ్యత్వాలు చేయించడంలో ముందు ఉన్నానని ఈ సంవత్సరం కూడా ప్రస్తుతానికి సుమారు 300 సభ్యత్వాలు చేయించి నియోజకవర్గంలో మొదటి స్థానంలో తన గ్రామం తరపున నిలిచినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ ప్రయాణంలో తనకు సహకరించిన తన తోటి జనసైనికులకు మండల కమిటీ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుకుంటునన్నానని, అలాగే సభ్యత్వాలు గడువు ఇంకా 2 రోజులు మాత్రమే ఉందని ఇంకా సభ్యత్వాలు చేయించుకొనివారు చేయించుకుని పార్టీ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలని మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ తెలిపారు. ఈ ప్రక్రియలో దేశినీడి శివ, జానకి మణికంఠ,మేకా జాన్,ఉలిసి శ్రీనివాస్, నాతిపాము, వీరబాబు, మద్దూరి సత్యనారాయణ, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## గోకవరం రోడ్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గంను అభినందించిన ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:జగ్గంపేట గోకవరంరోడ్ లైన్ కు చెందిన శ్రీ లక్ష్మీ గణేష్ ఆటో యూనియన్ నూతనంగా ఆటో యూనియన్ పాలకవర్గమును ఆ యొక్క యూనియన్ సభ్యులు అందరూ కలిపి ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్ గా జగ్గంపేట గ్రామం కు చెందిన కిలపర్తి వీరబాబు ను, వైస్ ప్రెసిడెంట్ గా జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఐతిరెడ్డి సాయి కృష్ణ ను, సెక్రటరీ గా జగ్గంపేటకు చెందిన ద్వారా సత్తిబాబు ను జాయింట్ సెక్రెటరీ గోకవరం మండలం మల్లవరం గ్రామానికి వడ్లమూరి అప్పారావును (చిన్న), ట్రెజరర్ గా జగ్గంపేట కు చెందిన సీదిరి మురళీకృష్ణ ను కార్యవర్గంగా ఎన్నుకోవడమైనది. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ కిలపర్తి వీరబాబును పాలకవర్గం ను వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ గారు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకూరి జయరాజ్ గారు, ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీను గారు, ఎంపీటీసీ ఆకుల శ్రీధర్ గారు నీలపల్లి అప్పారావు గారు అంబేద్కర్ వాది,పచ్చిపులుసు వీరబాబు గారు,రవి గారు, మక్కు హరీషగారు, మువ్వల ప్రసాద్ గారు, నేదురి వీరబాబు, పల్ల రాజు, కొల్లు యాసు, కొల్లు సతీష్, సానబోయిన సత్తిబాబు , ఇసరాపు లోవరజు, వైబోగుల వీరబాబు,ఐసారపు సురేష్, తదితరులు

## న్యాయ సేవల మానిటరింగ్ కమిటీ మీటింగ్



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు గౌరవ 8వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ఆర్.రాజీవ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి ప్యానెల్ లాయర్లు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ సభ్యులతో మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించారు.న్యాయ సేవలు అవసరమైన వారికి మెరుగైన, సత్వరమైన పరిష్కారం చూపించడం ప్యానెల్ లాయర్ల ప్రధాన కర్తవ్యమని న్యాయ మూర్తి రాజీవ్ అన్నారు. సమస్యలు, సందేహాలు ఉంటే వెంటనే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని వారు పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థల చట్టం, 1987 పై న్యాయవాదులకు స్పష్టమైన అవగాహన ఉండాలని. ఉచిత న్యాయ సహాయం పొందే అర్హత ఉన్న వారికి మెరుగైన న్యాయ సేవలు అందించాలని చెప్పారు. రాజమహేంద్రవరం లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ ఏర్పడిన నాటి నుండి వారు చెప్పన కేసులు ఏ దశలో ఉన్నాయని న్యాయమూర్తి ప్రత్యూష కుమారి ఆరా తీశారు. రానున్న రోజుల్లో మరింత మెరుగ్గా పని చేయాలని సూచించారు. ప్యానెల్ లాయర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్ సభ్యులు సత్వర న్యాయ సేవల వల్ల ప్రజలలో న్యాయ వ్యవస్థ పట్ల నమ్మకం బలపడుతుందని అన్నారు.

## సి సి ఎల్ ఏ ఇంతియాజ్‌కు పలు సమస్యలపై వినతి పత్రం



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ సి సి ఎల్ ఏ ఇంతియాజ్ ని,కలిసి వివిధ సమస్యల వినతిపత్రం ఇవ్వడం జరిగినది, సదర్ విషయమై అడిషనల్ సీసీఎల్ఏ వారు సానుకూలంగా స్పందించారు.

1. వీఆర్ఏలు పార్ట్ టైం ఉద్యోగులు, మరియు అనునిత్యం రీ సర్వే మరియు ఇతర పనులు విషయమై ఫీల్డ్ లో ఉంటున్నందున,ఫేస్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాల్సిందిగా కోరడమైనది.
2. డి ఎ మంజూరు చేయవలసిందిగా కోరడమైనది.
3. గ్రామ రెవెన్యూ అధికారుల ఖాళీ పోస్టులలో, వన్ టైం సెటిల్మెంట్ గా గ్రామ రెవెన్యూ సహాయకులకు పదోన్నతి ద్వారా, ఖాళీలను భర్తీ చేయవలసిందిగా కోరడమైనది. సదర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వి.ఎస్ దివాకర్, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి ధైర్యం, ప్రధాన కార్యదర్శి కే సత్యరాజు , ఏ వెంకటరమణ, పి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపోర్టర్ శిరికోటి సూర్యచంద్ర కుమారుడు అజిత్ మొదటి పుట్టినరోజు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి:కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 28: జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన రిపోర్టర్ సిరికోటి సూర్య చంద్ర కుమారుడు అజిత్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి అజిత్ కు ఆశీస్సులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత అత్తిలి శివకుమార్, దైవ ప్రసంగకులు 10టీవీ రిపోర్టర్, జీకే న్యూస్ సీఈవో గోరంట్ల కుమార్ పాల్, మహా న్యూస్ రిపోర్టర్ కొత్త సతీష్, మా టీవీ కృష్ణ, ఐ న్యూస్ సుబ్బన్న, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గంగరాజు, ఎన్ కే న్యూ సీఈవో వట్టూరి వీరబాబు, పడాల రాంబాబు, పడాల పాండు, విభిన్న ప్రతిభవంతుల జిల్లా అధ్యక్షులుమండపాక అప్పన్న దొర, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ వల్లి, మేటసీమ పో లరాజు, రిపోర్టర్ రావు, జనం న్యూస్ బుజ్జి, ఆంధ్ర క్యాతి శీను, పీపుల్స్ గార్డెన్ గంగాధర్, ప్రజాపాలన వీరబాబు, బీసీఎన్ విజయ్, రిపోర్టర్ కుమార్ రాజా అధిక సంఖ్యలో రిపోర్టర్లు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ పాదయాత్ర




పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం కేంద్రం నుండినరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంలో మాదిగల సంగ్రామ పాదయాత్ర మూడో రోజుకు చేరుకుంది. మహాజన నేత గౌరవ శ్రీ మంద కృష్ణ మాది గ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా కన్వీనర్ అద్దంకి బాబు మాదిగ సంగ్రామ పాదయాత్రలో మీడియాతో మాట్లాడుతూ %ాజ% రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై మాదిగ ప్రజలు మరియు యుద్ధానికి సిద్ధపడాలి.మార్చి 15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ముట్టడిలి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. అని అద్దంకి బాబు మాదిగ పల్నాడు జిల్లా పిలుపునిచ్చారు మాదిగల సంగ్రామ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఎస్ పి నాయకులు కనుమూరి కోటేశ్వరావు మాదిగ ఎం ఎస్ పి పల్నాడు జిల్లా కన్వీనర్ లి మల్లవరపు బాబు మాదిగ పల్నాడు జిల్లా ఎం ఎస్ పి కార్యవర్గ సభ్యులు లి చిరుగురి నాగరాజు మాదిగ వినుకొండ ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గుండాల నగేష్ మాదిగ నరసరావుపేట ఎంఎస్పి టౌన్ అధ్యక్షులు లి కొండే పోగు కుమారి మాదిగ పల్నాడు జిల్లా మహిళ నాయకురాలు లి గుజ్జర్లపూడి అశోక్ మాదిగ సత్తెనపల్లి నియోజకవర్గ ఎం ఎస్ పి నాయకులు కందుకూరి శ్యామ్ మాదిగ వినుకొండ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు భూదాల జానీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే



చౌడేపల్లి : టైలర్స్ డే సందర్భంగా చౌడేపల్లి మండలంలో టైలర్స్ బిల్డింగ్ వద్ద టైలర్స్ మీటింగ్ జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం టైలర్స్ కి చేయూతగా ప్రతి టైలరు 10000 రూపాయలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలలో భాగంగా టైలర్లు కూడా అందించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం మనకు అండగా ఉన్నందున మనమందరము కలిసికట్టుగా పనిచేయాలని మండల అధ్యక్షురాలు సిరాజన్ బి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టైలర్ సంఘం అధ్యక్షుడు హైదర్ మండల అధ్యక్షురాలు సిరాజన్ బి ఉపాధ్యక్షురాలు నాగవేణి జిల్లా కార్యదర్శి అనిత సెక్రటరీ అంజమ్మ జాయింట్ సెక్రటరీ సులోచన అదేవిధంగా గౌసియా లలిత పూజ రోజా గాయత్రి టైలర్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది

## ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పధాన్ని అలవరచుకోవాలి: ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంతోను ముడిపడి ఉందని, మనిషి దైనందిక జీవితంలో సైన్స్ ఒక భాగమని, అందుకని ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పధాన్ని అలవరచుకోవాలని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం పురస్కహరించుకొని ఈరోజు కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రఘురామ్ మాట్లాడుతూ సైన్సు అభివృద్ధి చెందడం వలన ప్రపంచం ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో నూతన ఆవిష్కరణలు, కొత్త విషయాలు కనుగొనడం జరిగిందన్నారు. సైన్స్ ప్రపంచ శ్రేయస్సును ఉపయోగపడేదిలా ఉండాలే కానీ వినాసనానికి దారి తీయకూడదన్నారు. సైన్సులో ఎంతైనా అభివృద్ధి సాధించొచ్చుని కానీ ఆ అభివృద్ధి ప్రకృతిని పడుచేసేదిలా ఉండకూడదు అన్నారు. ప్రకృతి కోపాన్ని ఏ సైన్స్ అపలేదని అన్నారు అందుకని ప్రకృతిని కాపాడుకుంటూ సైన్సు ను అభివృద్ధిలో ఉపయోగిం చాలన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత భారత రత్న సర్ సి వి రామన్ గారు కనిపెట్టిన రామన్ ఎఫర్ట్ కనుగొన్న రోజు ఫిబ్రవరి 28 అని అందుకని 1987 సంవత్సరం నుండి ఈ జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. మరో అతిధి కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్ మాట్లాడుతూ భారత్ జి 20 దేశాలలో స్థానం సంపాదించింది అన్నారు. విద్యార్ధులు సైన్స్ వలన చాలా లబ్ది పొందుతారన్నారు. జగ్గంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్సు ద్వారా ప్రపంచీకరణకు సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్సిబిషన్ లో చాలా సైన్స్ సంబంధిత ప్రదర్శనలు అతిధులు, విద్యార్థులు వీక్షించారు. ఈ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాహితీ వర్మ, జనవిజ్ఞాన వేదిక వర్మ, వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, సైన్సు అధ్యాపకులు, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## పల్నాడు జిల్లా మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా కందుల అనిల్ కుమార్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) పల్నాడు జిల్లా మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా కందుల అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మీడియా మిత్రులు కందుల అనిల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కందుల అనిల్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు గా ఉన్నానని , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తూ రాజకీయ నేతలకు అధికారులకు ప్రజలకు మధ్య ఉండి సమన్వయంతో పనిచేస్తూ మీడియా రంగంలో గుర్తింపు తెచ్చుకున్నానని అన్నారు. పల్నాడు జిల్లా మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా బాధ్యతలు ఇచ్చిన అసోసియేషన్ నాయకులకు, జర్నలిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు జిల్లాలో జర్నలిస్టు సమస్యలపై పోరాడుతానని ప్రతి జర్నలిస్టు ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య తీరేంతవరకు పోరాడి వారికి న్యాయం జరిగేంత వరకు శ్రమిస్తానని అన్నారు. అధికారులతోనూ రాజకీయ నాయకులతోనూ వారి వెంట ఉంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా మంచి వార్తలను అందిస్తూ జర్నలిస్టు వృత్తికి గౌరవం వస్తానని అన్నారు. అధ్యక్ష బాధ్యతను తమపై పెట్టినందుకు అసోసియేషన్ నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్ట్ సమస్యలపై ప్రత్యేక జీవోలు ఏర్పాటు చేయాలని జర్నలిస్ట్ కుటుంబాలకు న్యాయం జరగాలని ప్రతి జర్నలిస్టు వృత్తిపరంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ మానసికంగా, శారీరకంగా ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం జర్నలిస్టులకు జీవనోపాధి కల్పించే విధంగా జీవోను ప్రవేశపెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని కోరుతున్నానని అన్నారు.

## 10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ శివారుణ అక్రమంగా సారా తయారు చేస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ కు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారు చేసేందుకు నిలువ ఉంచిన సుమారు వంద లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసి, సారా తయారీకి పాల్పడుతున్న మల్లిశాల గ్రామానికి చెందిన ఏలూరి ముసలయ్య తండ్రి నాగరాజు మళ్ళిశాల గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై విద్యాసాగర్ తెలిపారు. పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: వ్యవసాయ సలహా మండలి (ఆర్ బి కే )చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : ప్రభుత్వం 5 ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలు పైన ఉన్న రైతులకు 50శాతం సబ్సిడీ తో స్ప్రింకర్ల పైపుల ఏర్పాటు కు, ప్రభుత్వం అందజేస్తున్న సదవ కాశాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసా య సలహా మండలి (ఆర్బికే) చైర్మన్ కావూరి రమణారెడ్డి కోరారు. చీరాల మండలం కావూరి వారి పాలెం పంచాయతీ పరిధిలో, గతంలో 11 మంది రైతులు స్ప్రింకర్ల పైపుల కోసం, ఆర్. బి.కె లో దరఖాస్తు చేసుకోగా, అధికారులతో కలిసి, చైర్మన్ వ్యవసాయ భూములను పరి శీలించారు. స్ప్రింకర్ల పైపుల ఏర్పాటుకు భూములు అనుకూలంగా ఉన్నాయో, లేదో, ఆయా భూములలో బోరు ఉందో, లేదో తదితర అంశా లను పరిశీలించారు. రైతుల సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరిస్తుండటం ప్రశంసనీయమని, ఎవరైనా రైతులు సమస్యలు ఉంటే, తన దృష్టికి తీసుకువస్తే, వెంటనే చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ ల దృష్టికి తీసుకు వెళ్లి, తక్ష ణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రైతులకు చైర్మన్ రమణారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ రమణా రెడ్డి తో పాటు, పి.ఏ.సి.ఎస్ బ్యాంకు డైరెక్టర్ మేడిబోయిన రత్నారెడ్డి, ఆర్.బి.కె.అధికారిణి ఏమేలియా, నింబస్ కంపెనీ డి.సి.ఓ సాయిరామ్, ఎం.ఐ. ఇంజనీర్ లోకేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాంబాబు,రైతులుపాల్గొన్నారు.

## దివ్యాంగులకు సంక్షేమ పథకాలన్నీ అందేలా చూడండయ్యా: నవ్యాంధ్ర వికలాంగుల హక్కులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందేలా చూడండయ్యా అంటూ, నెల్లూరు నగర ఎమ్మె ల్యే పి. అనిల్ కుమార్ కు, నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల వారి వలన, నెల్లూరు పట్టణంలోని దివ్యాంగులు చాలా నష్టపోతున్నారని, అనిల్ కుమార్‌కు వివరించారు. ఇప్ప టికైనా సమగ్ర విచారణ జరిపి, ఏ డి ని బదిలీ చేసి, సమర్థత గల అధికారిని నియమించాలని విజ్ఞప్తి చేస్తూ, వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో షేక్ కాలేషాతో పాటు, జిల్లా కార్యదర్శి సయ్యద్ భాష, మదన్ మోహన్ మోహన్, ఆంటోనీ, మాల కొండయ్య, అలీమ్ భాయ్, ఎస్.డి. జబ్బర్ తదితరులు ఎమ్మెల్యే ని కలిసిన వారిలో ఉన్నారు.

## రాజకీయాలకతీతంగా వార్డు అభివృద్ధికి సంపూర్ణ సహకారం: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్

**ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కి, మద్దతు పలికిన కౌన్సిలర్ మొగిలి దీపిక**



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : రాజకీయాలకతీతంగా వార్డు అభివృద్ధికి, ఖచ్చితంగా సహకారం అందిస్తానని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి స్పష్టం చేశారు. చీరాల మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మొగిలి దీపిక మంగళవారం చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి కి మద్దతు పలికారు. వార్డు అభివృద్ధిని కాంక్షించి, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు తో కలిసి, పని చేయాలని నిర్ణయించుకున్నట్లు, ఈ సందర్భంగా మొగిలి దీపిక చెప్పారు. మొగిలి దీపిక,ఆమె భర్త మాజీ కౌన్సిలర్ మొగిలి బాబ్జీలను, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి సాదరంగా ఆహ్వానించారు. సమిష్టిగా కలిసి పనిచేసి, వెనకబడిన ఒకటో వార్డును, అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆయన వారికి సూచించారు. ఆ వార్డు నాయకులు దాసరి శ్రీకాంత్, మల్లి నవీన్, నల్లగండ్ల ప్రభాకర్ రావు, మొగిలి శ్రీనివాసరావు, మొగిలి జయ, కొండ్రగుంట ఈశ్వర్ ,దుడ్డు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలపై కఠిన చర్యలు




నరసాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన, ప్రోత్సహించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంఛార్జి జాయింటు కలెక్టరు ఎం సూర్యతేజ అన్నారు..మంగళవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో లింగ నిర్ధారణ చట్టం డివిజన్ స్థాయి కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్, ఇంఛార్జి జిల్లా జాయింట్ కలెక్టరు ఎం సూర్యతేజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని దీనిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేపట్టి ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్లను, రెన్యువల్స్ ను పరిశీలించాలన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటరులో చట్టవిరుద్ధంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు చేస్తే సంబంధిత స్కానింగ్ సెంటరు నిర్వాహకులపై విచారణ చేసి నేరం రుజువైతే క్రిమినల్ కేసులను నమోదు చెయ్యాలని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. అనుమతులు ఉన్న అన్ని స్కానింగ్ సెంటర్ల వద్ద లింగ నిర్ధారణ పరీక్షలు నేరం, ఇక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు అన్న హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టంపై అవగాహనా సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. వి ప్రసాద్, సర్కిల్ ఇనస్పెక్టర్ సురేష్ బాబు, న్యాయ నిపుణులు చల్లా దానయ్య నాయుడు, హెల్త్ ఎడ్యుకేషన్ ఎం నాగమణి, హెల్త్ అసిస్టెంట్ వై.విజయ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం!ఒకరి ప్రాణాన్ని కాపాడుదాం!

**క్యాపో సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం**
**క్యాపో సొసైటీ ప్రెసిడెంట్ మొగిలి దయ**



జి.కొండవారం: ఫిబ్రవరి 28:(ప్రజా పాలన న్యూస్ ):కొండపల్లికి చెందిన క్యాపో సొసైటీ ప్రెసిడెంట్,కొండపల్లి మున్సిపాలిటీ 5వ డివిజన్ కౌన్సిలర్ మొగిలి దయ మంగళవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ, రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుదాం అన్నారు. మనం రక్తం ఇవ్వడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే వాళ్ళం అవుతాం మని దయ అన్నారు.క్యాపో సోసైటీ ఆధ్వర్యంలో రక్తదానం ఇవ్వడం జరుగుతుందన్నారు.మంగళవారం విజయవాడ న్యూ గవర్నమెంట్ హాస్పిటల్ నందు 0 పాజిటివ్ బ్లడ్ అవసరం అని తెలియగానే,క్యాపో సోసైటీ తరుపున వెళ్లి సాజిద్ అనే యువకుడు రక్తం డొనేట్ చేయడం జరిగిందన్నారు.రక్తం డొనేట్ సాజిద్ కు క్యాపో సోసైటీ తరుపున దయ కృతజ్ఞతలు తెలిపారు.ఎవరైనా రక్తదానం చేసే ఆలోచన ఉన్న,లేక రక్తం అవసరం ఉన్న మాకు తెలియ పరచగలరని దయ తెలిపారు.

## టైలర్స్ డే వేడుకలలో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు



నందిగామ ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి టైలర్స్ డే సందర్భంగా టైలర్స్ డే వేడుకలు పట్టణంలోని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ సెంటర్ నుంచి ర్యాలీనిర్వహించారుఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్ట ర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ వస్త్రాన్ని కత్తిరించి, కలిపి కుట్టి ఓ రూపు తెచ్చేది దర్జీలు, ఆ దుస్తులు మనిషికి దర్జాను తీసుకువస్తాయి, ఇలా ఓ మనిషికి డ్రెస్సులతో హుందాతనాన్ని తీసుకువస్తున్న దర్జీలు కూడా ఉన్నతంగా అభివృద్ధి చెందాలన్నారు, అర్హులైన ప్రతి దర్జీకి ఏడాదికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని సంక్షేమ పథకం ద్వారా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారు, స్థా నికంగా దర్జీలంతా యూనియన్ గా ఏర్పడి ప్రత్యేకం గా టైలర్స్ డే వేడుకలు నిర్వహించుకోవడం అభినం దనీయమన్నారు, మీ యూనియన్ లో సభ్యులకు ఇ బ్బందులు ఎదురైతే మిగతా వారంతా సంఘటితంగా సోదరుభావంతో ఆదుకోవాలన్నారు, అనంతరం ఎ మ్మెల్యేని టైలర్స్ అసోసియేషన్ వారు ఘనంగా సత్క రించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమెల్లి మురళి, టై లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సైదా, ఉదయభా స్కర్ రావు, రామిరెడ్డి నరసింహారావు, బాజీ, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.


FORM IV
(See rule 8)

Statement about ownership and other particulars about News Paper
**PRAJAPALANA** RNI Reg No : APTEL/2008/25531

| | | |
|---|---|---|
| 1. Place of publication | : | **VISAKHAPATNAM** |
| 2. Periodicity of its publication | : | DAILY |
| 3. Printer's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION<br>50-61-3, RAJENDRA NAGAR, SEETHAMPET,<br>VISAKHAPATNAM-16, ANDHRAPRADESH,<br>INDIA. |
| 4. Publisher's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION<br>50-61-3, RAJENDRA NAGAR, SEETHAMPET,<br>VISAKHAPATNAM-16, ANDHRAPRADESH,<br>INDIA. |
| 5. Editor's Name | : | SAJJA DHANUNJAYA SARATH |
| Nationality | : | INDIAN |
| Address | : | UNYTED PUBLICATION<br>50-61-3, RAJENDRA NAGAR, SEETHAMPET,<br>VISAKHAPATNAM-16, ANDHRAPRADESH,<br>INDIA. |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital. | : | SAJJA DHANUNJAYA SARATH<br>UNYTED PUBLICATION<br>50-61-3, RAJENDRA NAGAR, SEETHAMPET,<br>VISAKHAPATNAM-16, ANDHRAPRADESH,<br>INDIA. |

I, SAJJA DHANUNJAYA SARATH hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 28-02-2023
Place : VISAKHAPATNAM

Sd/-
SAJJA DHANUNJAYA SARATH
Printer & Publisher

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 01, మార్చి 2023**

### జాతి నేతలపై కాంగ్రెస్ కపట ప్రేమ

కాంగ్రెస్ 85వ ప్లీనరీ సందర్భంగా ఆ పార్టీ విడుదలచేసిన ఒక ప్రకటనలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రం లేకపోవడం దేశ వ్యాప్తంగా అనేకమందిని విస్మయపరిచింది. బిజెపిని కాంగ్రెస్ కాపీ కొడుతోందని కశ్మీర్‌లో సొంత పార్టీ పెట్టిన గులాం నబీ ఆజాద్ విమర్శించారు. మౌలానా ఆజాద్ వినూత్నంగా ఆలోచించే మేధావి అని, విద్యారంగం వికాసానికి, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు ఎనలేని కృషి చేశారని గత నవంబర్‌లో ఆయన జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరంలో మౌలానా పాత్ర స్ఫూర్తిదాయకమైనదని ఆయన అన్నారు. మైనారిటీలను బుజ్జగించి ఓటు బ్యాంకులుగా ఉపయోగించుకునే కాంగ్రెస్ సంస్కృతిని బిజెపి వ్యతిరేకిస్తోంది. స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా చరిత్ర విస్మరించిన స్వాతంత్ర్య సమరయోధులు గులాం రసూల్ నజ్కీ (కశ్మీర్), సయ్యద్ ఫిదా హుస్సేన్ (బిహార్ ), మౌల్వీ అజ్మత్ ఉల్లా (ఢిల్లీ) లాంటి ఎందరినో మోదీ ప్రభుత్వం స్మరిస్తోంది. సోమవారం బడ్జెట్‌పై నిర్వహించిన వెబినార్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ సమాజంలో అత్యంత వెనుకబడిన వారిలో పస్మందా ముస్లింలు ఉన్నారని, ఎలాంటి వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు వారికి చేరుకునేలా చూడాలని, ఇదే సుపరిపాలనకు తార్కాణమని అన్నారు. మౌలానా ఆజాద్‌ను మాత్రమే కాదు, కాంగ్రెస్ విస్మరించిన అంబేడ్కర్, సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్, పీవీ నరసింహారావు లాంటి నేతలను కూడా ప్రధాని మోదీ ప్రభుత్వం సముచిత రీతిలో గుర్తించి గౌరవించింది. విచిత్రమేమంటే తాము ఇన్నాళ్లూ అవమానించిన ఈ నేతల చిత్రాలను ప్లీనరీ సందర్భంగా కాంగ్రెస్ పోస్టర్లలోనూ, ప్రకటనల్లోనూ ప్రకటించడమే. కాంగ్రెస్‌లో కుటుంబపాలనకు, వారసులకూ ఉన్న విలువ ఏనాడూ ఆ పార్టీ నిర్మాణానికి, దేశ ప్రయోజనాలకూ తోడ్పడ్డ వారికీ ఉండదు. తాము విస్మరించిన నేతలు సాధించిన ఫలితాలను కూడా కాంగ్రెస్ తన ప్రథమ కుటుంబ నేతల ఖాతాల్లోకే జమ చేసుకుంటుంది. కాంగ్రెస్ ప్లీనరీ జరిగిన తీరు చూస్తే సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీల భజన తప్ప మరేమీ కనపడదు. సోనియా, రాహుల్ పైనే ప్రత్యేక వీడియోలు చిత్రించి కీర్తించడం, ప్రియాంకపై రాయ్‌పూర్ విమానాశ్రయం దారిలో రెండు కిలోమీటర్ల పొడవునా గులాబీల వర్షం కురిపించడం కాంగ్రెస్‌లో వ్యక్తిపూజకు, వందిమాగధ సంస్కృతికి నిదర్శనం. పీవీ హయాంలో సాధించిన ఎన్నికల ఫలితాలు కూడా సోనియా, రాహుల్, ప్రియాంకలు కలిసి గత పదేళ్లలో సాధించలేకపోయారు. మరేమి సాధించారని వారిని ప్లీనరీలో అంతగా కీర్తించారు? పాపం, ఈ వందిమాగధ స్తోత్రాల ఆర్భాటం మధ్య దళితుడైన మల్లికార్జున ఖర్గేను పెద్దగా పట్టించుకునేవారే లేకపోయారు. అత్యంత క్రింది స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగిన ఖర్గే ప్రస్థానం గురించి రాయపూర్ ప్లీనరీలో ప్రత్యేకంగా కార్యకర్తలకు వీడియోల ద్వారా ఎందుకు వివరించలేదు? రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను ఏనాడూ కాంగ్రెస్ గౌరవించలేదు. రాజ్యాంగ అసెంబ్లీకి కూడా ఆయన బెంగాల్ నుంచి ముస్లింలీగ్ మద్దతుతో ఎంపిక కావల్సి వచ్చింది. మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్, డా. రాజేంద్ర ప్రసాద్ పట్టుబట్టి అంబేడ్కర్‌ను రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ అయ్యేలా చూశారు. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తర బొంబాయి నుంచి పోటీ చేసిన బాబాసాహెబ్‌ను కాంగ్రెస్ పనిగట్టుకుని ఓడించింది. 1954 ఉప ఎన్నికల్లో కూడా అంబేడ్కర్‌ను ఓడించేందుకు నెహ్రూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిజానికి మహాత్మాగాంధీ ఒత్తిడితోనే అంబేడ్కర్‌ను నెహ్రూ మంత్రివర్గంలో తీసుకుని న్యాయశాఖ మంత్రిగా నియమించారు. అయినప్పటికీ అనేక కీలకమైన క్యాబినెట్ కమిటీల్లో తనకు నెహ్రూ స్థానం ఇవ్వలేదని అంబేడ్కర్ స్వయంగా వాపోయారు. హిందూకోడ్ బిల్లు, కశ్మీర్ సమస్య, ఆర్థిక, విదేశాంగ విధానాలపై నెహ్రూతో తీవ్రంగా విభేదించిన అంబేడ్కర్ చివరకు మంత్రివర్గం నుంచి రాజీనామా చేయాల్సి వచ్చింది. కశ్మీర్‌కు ఆర్టికల్ 370 క్రింద ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడాన్ని అంబేడ్కర్ వ్యతిరేకించిన విషయం చారిత్రక వాస్తవం. మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన తర్వాత అంబేడ్కర్ తన పుస్తకాలను ప్రచురించేందుకు కొంత మొత్తాన్ని కోరితే కూడా నెహ్రూ ప్రభుత్వం తిరస్కరించింది. అస్పృశ్యులు, అణగారిన వర్గాల కోసం ప్రతి దశలోనూ కాంగ్రెస్ అగ్రనేతలతో పోరాడినందుకే కదా అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఈ విధంగా అవమానించింది? అంబేడ్కర్ సృష్టించిన సామాజిక విప్లవం గురించి మోదీకి మంచి అవగాహన ఉన్నందునే నాగపూర్‌లో దీక్షాభూమితో పాటు అనేక చోట్ల ఆ మహనీయుని జాతీయ స్మారక స్థలాల్ని నిర్మించారు. లండన్‌లో కూడా ఆయన నివసించిన ఇంటిని స్మారక చిహ్నంగా మార్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామ స్వపరిపాలన, సామాజిక సామరస్యంతో సహా అనేక కార్యక్రమాలు నిర్వహించడంపై మోదీ ప్రభుత్వమే ప్రప్రథమంగా శ్రద్ధ చూపింది. అంబేడ్కర్ పట్ల వ్యవహరించినట్లే నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్, పీవీ నరసింహారావు మొదలైన నేతల పట్ల కూడా కాంగ్రెస్ అన్యాయంగా వ్యవహరించింది. స్వాతంత్ర్యోద్యమంలో సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్రను కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరించాయని, అందుకు బోస్ పట్ల కాంగ్రెస్ నేతల అసూయే కారణమని ఆయన కుమార్తె అనితాబోస్ స్వయంగా ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మోదీ హయాంలో నేతాజీ బోస్ 125వ జయంతి ఘనంగా జరుపుకోవడాన్ని, ఇండియాగేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠాపించడాన్ని ఆమె ఎంతో ప్రశంసించారు. భారత దేశాన్ని సమైక్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ పటేల్‌కు కూడా కాంగ్రెస్ హయాంలో చరిత్ర పుటల్లో అంత ప్రాధాన్యం లభించలేదు. అందుకే ఐక్యతా విగ్రహం పేరుతో కేవడియా వద్ద 597 అడుగుల ఎత్తైన పటేల్ నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠాపించేలా మోదీ శ్రద్ధ తీసుకున్నారు. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి అధునాతన భారతదేశ నిర్మాణానికి బాట వేసిన పీవీ భౌతిక కాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి తీసుకురానివ్వకుండా హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరిపించిన దుర్మార్గ సంస్కృతి కాంగ్రెస్‌ది. దేశ రాజధానిలో పీవీ స్మారక చిహ్నాన్ని కూడా మోదీ ప్రభుత్వమే నిర్మించింది. తీన్‌మూర్తి భవన్‌లోని ప్రధానమంత్రి సంగ్రహాలయలో అందరు ప్రధానమంత్రులతో పాటు పీవీ హయాంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సముచిత ప్రాధాన్యతనిచ్చారు. ఇప్పుడు ప్లీనరీ సందర్భంగా వేదికపైన, ప్రకటనలలోనూ అంబేడ్కర్, సర్దార్ పటేల్, సుభాష్ చంద్రబోస్, పీవీ చిత్రాలను ముద్రించి వారి పట్ల కాంగ్రెస్ బూటకపు ప్రేమను ప్రదర్శిస్తోంది. ప్రజలకు నిజానిజాలు తెలియవనుకుంటున్నారా?

# రాజ్యాంగ సంస్థలపై నమ్మకం పోతోంది!




ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని అసలైన శివసేన పార్టీగా గుర్తిస్తూ, దానికే ఎన్నికల చిహ్నమైన 'విల్లు, బాణం' కేటాయిస్తూ భారత ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం పట్ల మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన నాయకుడు, ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు. ఉద్ధవ్ థాకరే మరొక అడుగేసి, ఎన్నికలకు సంబంధించిన ఈ రాజ్యంగ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, సరైన ప్రక్రియ ద్వారా ప్రక్షాళన చేసి పునర్వ్యవస్థీకరణ జరగాలని డిమాండ్ కూడా చేశారు. 2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలే భారతదేశంలో చివరి ఎన్నికలయ్యే ప్రమాదమున్నదని, ఆ తరువాత వచ్చేది నియంతృత్వ పాలన కావచ్చునని భవిష్యవాణి కూడా చెప్పారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ నాయకుడు, అపార అనుభవం వున్న సీనియర్ రాజకీయవేత్త శరద్ పవార్, ఎన్నికల సంఘం నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ, కొన్ని రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుందని, తన రాజకీయ జీవితంలో ఒక రాజకీయ పార్టీకున్న మొత్తం నియంత్రణను సమూలంగా తీసేసి ఇతరులకు అప్పచెప్పడం ఎన్నడూ జరగలేదని అన్నారు. గతంలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న ఈ భారత రాజ్యాంగ సంస్థ పూర్వపు సంప్రదాయాన్ని, నిష్పాక్షికమైన ప్రతిష్టనూ నిలుపుకోగలదా అన్న ఆందోళన క్రమేపీ కలుగుతున్నది. ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగం ప్రసాదించిన సుమారు 20రాజ్యాంగ సంస్థలు నిష్పాక్షికంగా పనిచేయాలి. కాని ఇప్పుడు అంతా ఆ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతున్నది. స్వాతంత్ర్యానంతరం కొంతకాలం మినహాయించి, కేంద్రంలో అధికారంలో ఉన్న వరుస ప్రభుత్వాల రాజకీయ జోక్యంతో, ఈ సంస్థల తటస్థ స్వభావం వివాదాస్పదంగా మారుతూ వస్తున్నది. ఉదాహరణకు అటార్నీ జనరల్ అనే రాజ్యాంగ సంస్థనే తీసుకుందాం. కేంద్ర ప్రభుత్వ ప్రధాన న్యాయ సలహాదారైన అటార్నీ జనరల్ సర్వసాధారణంగా ప్రముఖ న్యాయ నిపుణుడై వుంటాడు. కేంద్ర మంత్రిమండలి సలహా మేరకు ఆర్టికల్76(1) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకం చేయడం అంటే ఒకవిధంగా తటస్థ వ్యక్తి కాదనే కదా! అయినప్పటికీ ఇది ఒక రాజ్యాంగ అధికారవే. కార్యనిర్వాహక అధికారం లేని అటార్నీ జనరల్‌కు సహాయపడేందుకు సొలిసిటర్ జనరల్, అదనపు సొలిసిటర్ జనరల్ వుంటారు. అటార్నీ జనరల్ వెల్లడించిన అభిప్రాయాలు పలుసందర్భాలలో రాజకీయంగా ఉండేవని విశ్లేషకులు అభిప్రాయపడేవారు. ఒక సందర్భం పేర్కొనాలంటే, ఇందిరాగాంధీ ప్రజల కనీస హక్కులను కాలరాస్తూ 1975 జూన్ 25న ఆమె దేశంలో ఎమర్జెన్సీ విధించారు. అప్పుడు ఒకసారి, 'అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక హక్కులు రద్దు అవుతాయని వాదిస్తున్నారు కదా, జీవించే హక్కు కూడా రద్దు అవుతుందా?' అని దేశ సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ హన్స్‌రాజ్ ఖన్నా ప్రశ్నించినప్పుడు అలనాటి అటార్నీ జనరల్ నిరేన్‌డే ఔనని సమాధానమిచ్చారు!మరో ప్రధానమైన రాజ్యాంగ సంస్థ 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్' (కాగ్). భారతదేశ అత్యున్నత ఆడిట్ సంస్థ 'కాగ్' రాజ్యాంగంలోని ఆర్టికల్ 148కి అనుగుణంగా ఏర్పాటైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన శాఖల, స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల, ప్రభుత్వ కార్పొరేషన్ల, ప్రభుత్వం ద్వారా గణనీయంగా నిధులు పొందుతున్న సంస్థల వివిధ రకాల ఆదాయ, వ్యయాలను ఆడిట్ చేసే అధికారం కాగ్‌కు వుంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. అలా జరిగే నియామకంలో ప్రభుత్వానికి నచ్చిన వ్యక్తినే నియమించడానికి అవకాశాలు ఉన్నాయనడానికి ఉదాహరణగా ప్రస్తుతం ఆ పదవిలో వున్న గిరీష్ చంద్ర ముర్మ నియామకాన్ని పేర్కొనవచ్చేమో. కాకపోతే ఆయన ఆ పదవికి అత్యంత అర్హుడు కావచ్చుననేది వేరే విషయం. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ముర్మ ఆయనకు ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు కదా! ఇలాంటప్పుడు పారదర్శకతకు ప్రామాణికం ఏంటి? మరొక వివాదాస్పద రాజ్యాంగ సంస్థ ఆర్థిక సంఘం లేదా ఫైనాన్స్ కమిషన్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యన ఉండాల్సిన ఆర్థిక సంబంధ బాంధవ్యాలను నిర్వచించడానికి రాజ్యాంగం 280 ప్రకరణ కింద, ఐదేళ్లకు ఒకసారి క్రమానుగతంగా రాష్ట్రపతి ద్వారా ఏర్పాటు చేయబడే రాజ్యాంగ సంస్థే ఫైనాన్స్ కమిషన్. ఇంతవరకు 15 ఫైనాన్స్ కమిషన్ల ఏర్పాటు జరిగింది. పలు సందర్భాలలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన రాజకీయ నాయకుడిని కమిషన్ చైర్మన్‌గా నియమమించడం ఆనవాయితీ. కమిషన్ ఉద్భవించి 70 ఏళ్లు దాటినప్పటికీ, కేంద్ర-రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ, ఆర్థిక సంఘం ఆలోచనాధోరణిలోను, విధానంలోను గుణాత్మక మార్పు ఆశించినంత స్థాయిలో కనిపించలేదు. భారత దేశ విస్తృత ఆర్థిక విధానం మొత్తం కేంద్ర ప్రభుత్వంతో ఉంటుంది. ఏ నిధులనైతే, పన్నులనైతే కేంద్రం విధిగా రాష్ట్రాలకు పంపిణీ చేయాలో, చేయాల్సిన ఆగత్యం ఉందో, ఆ పని చేయకుండా వాటిని కేంద్రీకరించి తమ గుప్పిట్లో పెట్టుకున్నది. ఈ నేపథ్యంలోనే, భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తాను ప్రతిపాదించిన జాతీయ అభివృద్ధి అజెండాలో భాగంగా, రాజ్యాంగ సంస్కరణలు అనే అంశం కింద, కేంద్ర ఆర్థిక వనరులను, రాష్ట్రాల ఆర్థిక వనరులను, పరిస్థితులను విశ్లేషించడానికి, అంచనా వేయడానికి. శాశ్వత ప్రాతిపదికమీద ఆర్థిక సంఘం ఏర్పాటు జరగాలని సూచించారు. భారత ప్రభుత్వ గ్రూప్ 'ఎ' అధికారుల, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సీనియర్ అదికారుల, స్వతంత్ర ప్రతిపత్తి కల కేంద్ర సంస్థల అధికారుల నియామకాలకు సంబంధించిన ప్రీమియర్ కేంద్ర నియామక రాజ్యాంగ సంస్థ, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్సీ). అఖిలభారత సర్వీసు అధికారుల నియామకం కూడా యుపీఎస్సీ నిర్ధారించిన విధానం ద్వారా మాత్రమే జరగాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నది. ఒక్క నియామకమే కాకుండా బదిలీ, పదోన్నతి, క్రమశిక్షణా వ్యవహారంలో కూడా ప్రభుత్వం యుపీఎస్సీని సంప్రదించాల్సిన అవసరం ఉన్నది. ఆర్టికల్ 316 కింద యుపీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకాన్ని రాష్ట్రపతి చేస్తారు. అందుకే అది నేరుగా రాష్ట్రపతికే రిపోర్ట్ చేయాలి. ఇవన్నీ ఏ మేరకు రాజ్యాంగ స్ఫూర్తితో జరుగుతున్నాయో విశ్లేషించాలి. అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలి. రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా సర్వీస్ కమిషన్లు వుండాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది.మరో రాజ్యాంగ సంస్థ ఆర్టికల్ 263 కింద ఏర్పాటయ్యే అంతర్ రాష్ట్ర మండలి. దీని అవసరం కలిగినప్పుడు దాని ఏర్పాటు చేయడానికి రాష్ట్రపతికి అధికారం వున్నది. తదనుగుణంగా, 1990 సంవత్సరంలో సర్కారియా కమిషన్ సిఫార్సుల దరిమిలా, శాశ్వత ప్రాతిపదికన, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా మండలి ఏర్పాటైంది. రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను, సాధారణమైన ఉమ్మడి అంశాలను, విధానాలను చర్చించి, పరిష్కారం కనుగొనే లక్ష్యంతో మండలి పనిచేయాలి. ప్రధానమంత్రి (ప్రస్తుతం నరేంద్ర మోదీ) అధ్యక్షతన పనిచేసే అంతర్ రాష్ట్ర మండలిలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరూ సభ్యులే. సంవత్సరానికి మూడు పర్యాయాలు మండలి కలవాలని ఉద్దేశించబడినప్పటికీ, అలా అరుదుగా జరిగింది. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన ఈ మండలి ఎంతవరకు విజయవంతమయిందో సర్వత్రా తెలిసిన విషయమే. ఇవే కాకుండా షెడ్యూల్డ్ కులాల కొరకు జాతీయ కమిషన్, వెనుకబడిన తరగతుల కొరకు జాతీయ కమిషన్, షెడ్యూల్డ్ తరగతులవారికి జాతీయ కమిషన్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్లు... ఇలా మరికొన్ని రాజ్యాంగ సంస్థలు కూడా ఉన్నాయి. వీటిలో కొన్ని లక్ష్యాలకు అనుగుణంగా కొంతమేరకు పనిచేస్తున్నప్పటికీ ఇంకా చేయాల్సింది ఎంతో ఉన్నది. ఏదేమైనా భారత రాజ్యాంగ సంస్థలలో గుణాత్మక మార్పు రావాలి. వాటి పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకూడదు.

## స్టూడెంట్స్

వాళ్లంతా ఎటు వెళ్తున్నారు?
గుంపులు గుంపులుగా
ఎవరి ముఖాన్ని వారి అరిచేతుల్లో
దాచుకొని
స్థైర్యం ధైర్యం ఆత్మవిశ్వాసం ఆనందం
ఏమీలేక
భయం భయంగా తొందర తొందరగా
ధగధగమనే పగటి చీకటిలో
మూగ కలల వెంట.. మూకలు
మూకలుగా!

కాలేజీ క్యాంపస్సు క్యాంటీను
ప్లేగ్రౌండు లైబ్రరీ ఎక్కడ చూసినా వాళ్ళే..
బెల్లం కొట్టే రాళ్లలా!
పెద్ద పెద్ద మర్రిచెట్లలాంటి ప్రైవేటు
క్యాంపస్సుల్లో
మాటిమాటికీ కళ్లద్దాలు సర్దుకొని
వేల పేజీల పుస్తకాలు
తలవాల్చి నడుస్తున్నట్టున్నాయి
నడుములు ఒంగిన లాప్టాపులు
అప్రోచ్ రోడ్డు పక్కన చెట్టు కింద బెంచీలో
కూలబడినట్టున్నాయిజి
ఎక్కడా కరెంటు తీగల్లాంటి విద్యుత్
చైతన్యం
మచ్చుకైనా లేదు
నిలువు బొట్టుతో నిశ్శబ్ధం
రాజ్యమేలుతున్న చోట
ఏ కుర్ర ప్రశ్నల సవ్వడీ కనిపించడం లేదు
జడివానల్లా కూడికయ్యే పిడికిళ్లు
వరదల్లా పోటెత్తే దేహాలు
పిడుగుల్లా గర్జించే కంఠాలు
స్వేచ్ఛాకాశాలను ఆక్రమించే మబ్బుల్ని
ఎప్పటికప్పుడు మెరుపులై చెండాడే
జెండాలు
ఇపుడేమైపోయాయి?

ఎటు చూసినా సెల్ ఫోన్లను
హిప్నటైజ్ చేస్తున్న చురుకు కళ్ళు..
కూలింగ్ గ్లాసులు పెట్టుకున్న బీరు బుడ్డీలు
ఒంటరొంటరిగా నడుస్తున్నట్టుంది
అసలు ఈ నేలనంతా వెలిగించాల్సిన
వాళ్లు..
దోపిడీ కాలాలకు ఎదురు నిలబడి
భవిష్యత్తును దారి మళ్లించాల్సిన వాళ్ళు..
వాళ్ళేమయ్యారు?

గదిలోపలి గదిలోపలి గదిలోపలి
గదిలోకి వెళ్ళి తలుపేసుకున్నట్టున్నారు
కిటికీలు కూడా మూసుకున్నట్టున్నారు
ఉద్యోగ బానిసత్వానికి సిద్ధపడి
కెరీర్ గదుల్లో తలదాచ్చి
మాయమైపోయారు

చల్లగా ఈ నేలనంతా
ఉల్లిబాములు నొళ్ళుకున్నాక గానీ
టీనేజర్లు ఈ నెత్తుటి నేలవంక చూసేలా
లేరు!

**– కంచరాన భుజంగరావు**

## ఆశావాహం

దేహమంతా సందేహాన్ని నింపుకుని
చేతులు చాచి వేచి ఉన్నప్పుడు..
చేరిన ఋతువులన్నీ
శిశిరమై జారిపోయాయి
ఏకాంత శిఖరమై మిగిలాను !

శ్వాసలో విశ్వాసాన్ని పొదిగి
ఆశను ఆవాహనం చేసుకోగా..
విశ్వమే వచ్చి చెంత చేరింది
ఆహ్వానించకనే ఆలింగనం చేసుకుంది
ఉత్తుంగ తరంగాల సంద్రమై నిలిచాను
మానవ జీవన సౌందర్యమై వెలిశాను!

**– డా. డి.వి.జి.శంకర రావు,**
**మాజీ ఎంపీ,**



వ్యాసుడు వాల్మీకి, మనువు , స్వామి వివేకానంద, శంకరాచార్య, రామానుజం, సర్వేపల్లి రాధాకృష్ణన్, డి డి కోశాంబి , ఆర్ యస్ శర్మ, రాహుల్ సాంకృత్యాయన్, దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ , వంటి వంద మంది చేసిన పనితో సమానంగా బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఒక్కడే చేశాడు. తన రచనలు, భారత రాజ్యాంగం, బౌద్ధ స్వీకారం తో ఆధునిక కాలాన అంబేద్కర్ ఒక్కడే అందరిని పూర్వ పక్షం చేశాడు.ఆధునిక కాలాన మూఢ విశ్వాసాల తో, వర్ణ కుల వ్యత్యాసాలతో బ్రాహ్మణిజం ఎలా మారిపోయిందంటే దాన్ని ఎంత గెలికితే అంత వ్యాపిస్తుంది. బ్రాహ్మణిజాన్ని ప్రతి రోజు గెలకకండి. దాన్ని చిన్నది చేయాలంటే అంతకన్నా పెద్ద గీత గీయాలి. బౌద్ధ రచనలు, భారత రాజ్యాంగం, అంబేద్కర్ రచనలు చదవండి. మానవ సమాజానికి ఎంత గొప్ప చేర్పు అందించారో తెలుస్తుంది.

**– బి ఎస్ రాములు**

# రైతులకు అంబేద్కర్ కోనసీమ జిల్లా లో రూ.30 కోట్ల 47 లక్షల 4 వేలు లబ్ధి: జాయింట్ కలెక్టర్




అమలాపురం పిబ్రవరి28 ప్రజాపాలన ప్రతినిధి :13వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో 1,52,352 మంది రైతు కుటుంబాలు 2000 రూపాయలు చొప్పున రూ 30 కోట్ల 47 లక్షల 4 వేలు మేర ఈ లబ్ధి పొందాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెనాలి నుండి వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 13వ విడతగా. రూ 2, 000ల చొప్పున రైతు ఖాతాలకు డి బి టి విధానం ద్వారా రైతు ఖాతాలకు జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయంగా రూ 13, 500 లు ప్రతి ఏడాది అందించడం జరుగు తోందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద ఏడాదికి వ్యవ సాయ పెట్టుబడి సాయం కింద రూ. 13,500లు అందించడం జరుగు తోందని, దీనిలో రూ 6,000 నిధులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద కేంద్రం ఇస్తుండగా దీనికి తోడు రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.7,500 కలిపి మొత్తంగా ఏడాది కి రూ 13,500 పెట్టుబడి సాయంగా అందిస్తోందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 2019 ఫిబ్రవరిలో ప్రారంభించి నప్పటి నుండి, 2,000 రూపాయల చొప్పున 12 సమాన విడతల ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయబ డిందన్నారు. ఈ పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మూడు సమాన వాయిదాల ద్వారా ఏటా రూ. 6,000 ఆర్థిక సహాయం అందజే స్తున్నారన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన క్రింద13వ విడతలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో 1,52,352 మంది రైతు కుటుంబా లకు మొత్తం రూ. 30.47 కోట్ల మేర నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మంగళవారం రైతు ఖాతాలకు జమ చేశారన్నారు. అదేవిధంగా మాండోస్ తుఫాన్ మూలంగా నష్టపోయిన ఉప్పల గుప్తం మండలంలో 14 మంది రైతులకు 14 ఎకరాలలో పంటలు నష్టపోయినందున వీరికి ఇన్పుట్ సబ్సిడీ కింద రూ 71,820 రూపాయలు, పీఎం కిసాన్ కింద 5,476 మంది కౌలు రైతులకు రూ. 2 కోట్ల 40లక్షల 62 వేలు సహాయం అందజేయడం జరిగిందన్నారు. పంటలు నష్టపోయిన సందర్భంలో అదే సీజన్ ముగిసేలోపే పంట నష్టపరిహారాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తో%శీ%దని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వరరావు మాట్లాడుతూ వరుసగా నాలుగో ఏడాది మూడో విడతగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కార్యక్రమం కింద నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథక లబ్ది పొందేందుకు తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేయాలని సూచించారు ఈ పథకం కింద కుటుంబంలో భార్యకు భర్తకు పేరున భూములు ఉన్నప్పటికీ ఒకరికి మాత్రమే లబ్ధి చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతాంగ సంక్షేమమే, వైసిపి ప్రభుత్వ లక్ష్యం: చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : రైతాంగ సంక్షేమం, వారి శ్రేయస్సే, వైసిపి ప్రభుత్వ లక్ష్య మని, రైతులకు ఎటువంటి కష్టం రాకుండా, ముఖ్యమంత్రి జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్‌కాన్ఫరెన్స్ హాలు నందు, మూడో విడత రైతు భరోసా, ఇన్ ఫుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో అతిథిగా పాల్గొ న్న, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరిరమణారెడ్డి మాట్లాడుతూ,మేలైన విత్తనాలను రాయితీలపై ఇవ్వటమే కాకుండా, అధిక దిగుబడి వచ్చేలా రైతులు వ్యవసాయం చేసేందుకు, ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టటం ప్రశం సనీయమన్నారు. రైతు రుణాలను మాఫీ చేసి, రైతులకు భరోసా అందించడమే కాకుండా, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, దేశవ్యాప్తం గా అన్నిరాష్ట్రాల వారికి ఆదర్శప్రాయం కావటం గర్వకారణంగా ఉందని, ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుంద న్నారు. కార్యక్రమంలో అధికారులతో కలిసి, చైర్మన్ రమణా రెడ్డి, రైతులకు చెక్కులు పంపి ణీ చేశారు. కార్యక్రమంలో చీరా ల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డితో పాటు, బాపట్ల జిల్లావ్యాప్తంగా ఉన్న వ్యవసాయ సలహా మండలిల ప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం: రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు దుర్గాప్రసాద్



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : 300కు పైగా, దేవాలయాల మీద దాడులు జరిగితే, వైసిపి ప్రభుత్వం చోద్యం చూసస్తూ, హిందూ వ్యతి రేక బ్రాహ్మణ వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరిస్తుందని, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు చివుకుల దుర్గాప్ర సాద్ ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉండగా, అర్చకుల పదవీ విరమణ విధానాన్ని రద్దు చేస్తానని, జగన్ అధికారంలోకి వచ్చాక మాట తప్పా రని, 25 శాతం జీతాలు పెంచుతానన్న హామీని గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. అర్చకులకు స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టిస్తానన్న హామీని నెర వేర్చలేదని, అధికారంలోకి వచ్చినా, వైసిపి నాలుగేళ్లలో బ్రాహ్మణకార్పొరేషన్ ఫెడరేషన్ నిర్వీర్యం చేశారు.బ్రాహ్మణుల సంక్షేమం కోసం తెదేపా ప్రభు త్వం హయాంలో, 500 కోట్ల రూపాయలతో, కార్పొరేషన్ ఏర్పాటు చేసి, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, కానీ బ్రాహ్మణ కార్పొరేషన్ కు 1000 కోట్లు ఇస్తామని చెప్పి, సంక్షేమ పథకాలను సీఎం జగన్ రద్దు చేయటం దారుణమన్నారు. బ్రాహ్మణ కార్పొరే షన్ లోని ఉద్యోగులకు, వేతనాలు ఇవ్వలేని ప్రభుత్వం, మూడు రాజధానులు ఎలా కడుతుం దని ప్రశ్నించారు. టిడిపి హయాంలో వేదం చదువుకున్న విద్యార్థులకు, ఉపకార వేతనాలు అందించారని, కళ్యాణమస్తు పథకం కింద రు.70వేల వరకు ఆర్థిక సహా యం అందే దని, ఒకటో తరగతి నుండి పీజీ దాకా, చదివే విద్యార్థులకోసం భారతీ పథకాన్ని ప్రవేశపెట్టి, మృతి చెందిన బ్రాహ్మణుల అంత్యక్రియల కోసం, గరుడ పథకం కింద పదివేలు అంద జేశారని, నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు మెరుగయ్యేలా, తదితర పలు పథకాలను అమలు చేస్తే, జగన్ వాటన్నింటిని రద్దు చేసి, బ్రాహ్మణులపై కక్ష సాధింపు చర్యలకు వైసిపి ప్రభుత్వం పాల్పడుతుందని, వైసిపి ప్రభుత్వ వైఖరి పై, చివుకుల దుర్గాప్రసాద్ మండిపడ్డారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా గుండాల రాకేష్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 28 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా శ్రీశ్రీ కళావేదిక పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ గుండాల రాకేష్ ( నరసరావుపేట ) నియమితులయ్యారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ‘‘అంతర్జాతీయ సాహిత్య,సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ “ బిశ్రీశ్రీ కళావేదిక మరియు చేజర్ల ఇంద్రాణి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 9, 10 తేదీల్లో తిరుపతి మహతి కళాక్షేత్రంలో 48 గంటలపాటు ప్రపంచ రికార్డు కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉత్తర్వులు అందుకున్న రాకేష్ మాట్లాడుతూ”తనను ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాల ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యునిగా నియమించిన ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమీ చైర్మన్ ప్రతాప్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ, విజయవంతంగా కార్యక్రమ నిర్వహణకు పునరంకిత మవుతానని “అన్నారు.

## కూనవరం ప్రధాన డ్రైన్ పై యస్ యానాం వద్ద క్రాస్ బండ్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



ఉప్పలగుప్తం పిబ్రవరి28 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ రబీ సీజన్లో జిల్లా లోని పలు ప్రాంతాల లో సాగునీటి ఎద్దడి నివారణకు వివిధ డ్రైన్ ల పై ఇప్పటివరకు 81 క్రాస్ బండ్లు ఏర్పాటుచేసారు.గోదావరి సెంట్రల్ డెల్టా లోని ప్రధాన డ్రైన్లలో ఒకటైన కూనవరం ప్రధాన డ్రైన్ కూనవరం గ్రామ సమీపంలోని రంగరాజు కోడు మీడియం డ్రైన్ మరియు పాత సమనస డ్రైన్ల సంఘము నుండి మొదలై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలంలోని కూనవరం, యస్ యానాం, రాఘవులు పేట మరియు ఎన్ కొత్తపల్లి గ్రామాల మీదగా ప్రవహించి చివరకి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ డ్రైన్ 90.52 చదరపు కిలోమీటర్ల పరివాహక ప్రాంతాన్ని కలిగి గరిష్టంగా 56.92 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తుంది. ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి ఆశించిన మేరకు సాగునీటి ఇన్ఫ్లో లేకపోవడం తో సాధ్యమయ్యే ప్రదేశాలలో మేజర్, మీడియం మరియు మైనర్ డ్రైన్ ల మీదు క్రాస్ బండ్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో కూనవరం ప్రధాన డ్రైన్ పై ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామం వద్ద కమాండ్ ఏరియా డెవలప్మెంట్ కమిటీ సిఫారసుతో ఫ్లో బ్యాక్ నిధులనుంచి రూ 7.40 లక్షల తో క్రాస్ బండ్ ఏర్పాటు చేశారు. ఈ క్రాస్ బండ్ నిర్మాణం ఈ రోజు పూర్తయిన నేపథ్యం లో జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ఈ క్రాస్ బండ్ నిర్మాణం వల్ల ఆయకట్టుదారులకు కలిగే ప్రయోజనాలను మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్రాస్ బండ్ బంగాళాఖాతం నుండి సముద్రపు పోటు సమయం లో ఉప్పునీరు పంట పొలాల్లోకి ప్రవేశించికుండా చేయడం ద్వారా పంట దిగుబడి తగ్గుదల ను అడ్డుకోవడంతో పాటు ఈ రబీ సీజన్ లో మైనర్ మీడియం మరియు రెవెన్యూ డ్రైన్లలో నీటిని నిల్వచేసి తద్వారా గురుత్వాకర్షణ ద్వారా లేదా ఆయిల్ ఇంజన్ల ద్వారా సాగు భూములకు నీటిని అందించడానికి తోడ్పడుతుందని, ఈ రబీ సీజన్ లో శివారు భూములకు సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూసుకోవడంతో పాటు ఉప్పలగుప్తం కాట్రేనికోన మండలాల్లో దాదాపు 6 వేల ఎకరాల్లో పంటలను కాపాడుకునేందుకు ఆయకట్టుదారులకు ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆ ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ మైనర్ మీడియం మేజర్ డ్రైన్ ల మీద 81 క్రాస్ బండ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఈ రబీ సీజన్లో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎగ్జిబిషన్లు దోహదపడతాయి: ఆర్డిఓ సరోజినీ



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : విద్యార్థినీ, విద్యార్థులలో సృజనాత్మకశక్తిని వెలికి తీసి, వారికి సైన్స్ పట్ల అవగాహన పెంపొందింపజేసేం దుకు, సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయని,ఆర్.డి.ఓ. పి.సరోజినీ అన్నారు.చీరాల విజ్ఞాన భారతి హైస్కూల్లో, నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆర్డీవో ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆర్డీవో సరోజిని మాట్లాడు తూ, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంద న్నారు. ఇలాంటి ప్రదర్శనలద్వారా చిన్ననాటి నుండే, విద్యార్థులు సైన్స్ నేర్చుకోవాలన్న ఆసక్తిని పెంచుకొని, మంచి శాస్త్రవేత్తలుగా మారి, సమాజ అభ్యున్నతికి భాగస్వాములు అవుతారన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. బాల శాస్త్రవేత్తలను తలపించేలా, విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన వైజ్ఞా నిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. విద్యార్థులు రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించిన, ఆర్డీవో సరోజిని, వన్ టౌన్ సి. ఐ. మల్లిఖార్జున, తదితర ఆయా రంగాల ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డిఓ సరోజినీని,విద్యా సంస్థల ప్రతినిధులు, మర్యాదపూర్వకంగా, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ కరీముల్లా, డైరెక్టర్లు మేజర్ తోట.రోశయ్య, మన్నేపల్లి బ్రహ్మయ్య, టి.భూపేంద్ర, జి సుబ్బారావు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదలైన వృద్ధులు, అంధులకు రోటరీ నెలవారీ పెన్షన్ పంపిణీ



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, సేవా కార్యక్రమా లలో భాగంగా, జయంతిపేట లోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి నందు, 12 మంది నిరుపేద వృద్ధులు,అంధులకు, నెలవారీ పెన్షన్ కింద, ఒక్కొక్కరికి రూ. 5వందల చొప్పున, మొత్తం రూ. 6వేలు డా.బాబూరావు ఆర్థిక సహకారంతో, 4నెలల నుండి యివ్వడం జరుగుతుందని రోటరీప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో డా. ఐ.బాబూరావు, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పోలుదాసు రామకృష్ణ, చీరాలకృష్ణమూర్తి, రవికుమార్,ఇన్నయ్య,బజ్జిబాబు,వృద్ధులు పాల్గొన్నారు.

## మనిషి అందం దర్జీలు రూపొందించిన దుస్తులే కారణం: మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ : దర్జీల నేర్పరితనంతో రూపొందించిన వస్త్రాలతోనే వ్యక్తి యొక్క అందచందాలు బయటపడతాయని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం టైలర్సడే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్ నందు ఘనంగా నిర్వహించారు. టైలర్స్ జెండాను ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎన్జీవో హుమ్‌లో సభను నిర్వహించారు. తొలుత మిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మరళీకృష్ణ మాట్లాడుతూ చలనచిత్రరంగంలో మహానటులు రామారావు, అక్కినేని అత్యుత్తమ స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం దర్జీలు రూపొందించిన వస్త్రాలేనన్నారు. ఎన్.టి.ఆర్. వస్త్రాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారన్నారు. దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి వృత్తిదారులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వైసీపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి ఎం.డి చాన్‌బాషా, ఎం.మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, షయ్యద్ గఫర్, ఎ.సాంబశివరావు, సిహెచ్, జోషి, రిజ్వాన్, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్ సత్యనారయణ, వి.నరసింహరావు, ఆర్‌సిపి రెడ్డి, పలువురు దర్జీలు పాల్గొన్నారు.

## ప్రముఖ హెటిరో డ్రగ్స్ కంపెనీకి, 36 మంది సెయింట్ ఆన్స్ విద్యార్థుల ఎంపిక



చీరాల, ఫిబ్రవరి 28, ప్రజాపాలన : ప్రముఖ ఫార్మసూటికల్ కంపెనీ హెటిరో డ్రగ్స్‌కు, 36 మంది తమ సెయింట్ ఆన్స్ ఫార్మసీ విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. కళాశాల లో హెటిరో డ్రగ్స్ కంపెని వారు 2023 వ సంవ త్సరం, బి. ఫార్మసి, బి.టెక్ పూర్తి కాబోయే విద్యార్థులకు, కళాశాల లో నిర్వహించి న ఆఫ్ క్యాంపస్ సెలక్షన్స్ లో, వివిధ కళాశాలలనుండి 75మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 36 మంది తమ కళాశాల విద్యార్థులే ఎంపిక కావటం ఆనందంగా ఉందని, ఫార్మసీ కళాశాల ప్రధాన అధ్యాపకులు డా.వి.వి నాగేశ్వరరావు తెలియజేశారు. బి. ఫార్మసి ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 6గురు, యం.ఫార్మసి నుండి ఒక్కరు, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నుండి 13మంది, బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసి నుండి 13మంది, చీరాల ఇంజినీరింగ్ కళాశాల నుండి ఒక్కరు, డి.సి.ఆర్.యమ్ కళాశాల, ఇంకొల్లు నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన ప్రతి విద్యార్థికి రు.2.84లక్షల వార్షిక వేతనము, ఇతర అలవెన్సు లు లభిస్తా యని, 2023 సంవత్సరం జూన్ 1న, హెటిరో డ్రగ్స్ కంపెనీలో విధులలో చేరవలసి ఉంటుంద ని, కళాశాల ప్రాంగణ ఎంపికల విభాగఅధికారి యన్. పూర్ణ చంద్రరావు తెలిపారు.హెటిరో డ్రగ్స్ కంపెనివారు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో, ఎంపికైన విద్యార్థులకు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థు లు అభినందనలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత





జి.కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజా పాలన న్యూస్ ): మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామ వైసీపీ వైస్ ప్రెసిడెంట్ రొయ్యూరు ప్రసాదు మనుమరాలు చిన్నారి వర్షిత అన్నప్రాసన కార్యక్రమం భాగంగా హాజరయ్యారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న,దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డి-హనిమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



జి.కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజా పాలన న్యూస్ ): నియోజకవర్గ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)పర్యటనలో భాగంగా, మంగళవారం ప్రవాస ఆంధ్రులు వెల్లడం గ్రామానికి చెందిన లకి రెడ్డి హనిమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి,ముచ్చటించారు. అనంతరం గోగుళ్ళమూడి సత్యనారాయణ రెడ్డి అనారోగ్యంతో ఉండగా, విషయం తెలుసుకున్న అక్కల రామ్మోహన్రావు(గాంధీ) ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,మండల ఉపాధ్యక్షులు ఉదయ్ పడిగల,మరియు నాయకులు అక్కల సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన దేశానికే ఆదర్శం: సామినేని వెంకట కృష్ణ ప్రసాద్





నందిగామ ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి జొన్నల గడ్డ వేమూరి ఫంక్షన్ హాల్ నందు జగ్గయ్యపేట నియో జకవర్గంలోని నందిగామ మండలం ఏటుపట్టు గ్రామా ల సచివాలయ కన్వీనర్లు గృహసారధులతో ప్రత్యేక శి క్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ హాజ రై మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయా లని అన్నారు,దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఆం ధ్రప్రదేశ్లో సువర్ణమైన పాలన కొనసాగుతుందని అ న్నారు,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అం దిస్తూ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల మన్ననలు పొం దుతున్నారన్నారు,ఆయన సుదీర్ఘ పాదయాత్రలో ఇ చ్చిన హామీలన్నిటిని నెరవేర్చారన్నారు,చెప్పిన హామీ లే కాకుండా చెప్పని హామీలను కూడా నెరవేరుస్తూ ప్రజల హృదయాలలో నిలిచారని అన్నారు,175 స్థా నాలకు 175 గెలవాలంటే పార్టీ ముఖ్య నేతలు, కార్య కర్తలు సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు ఇప్పటి నుంచే కష్టపడాలని అన్నారు. అదేవిధంగా ప్రభు త్వంపై విషంచిమ్ముతు టిడిపి ఎల్లో మీడియా చేస్తు న్న దృశపచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారుఈ కార్య క్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరా వు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సీనియర్ నాయకు లు లగడపాటి వీరయ్య,దేవినేని నాగేశ్వరరావు, అంగ డాల పూర్ణచంద్రరావు, దేవినేని రామారావు,తదితర ప్రజాప్రతినిధులు,ఏటుపట్టు గ్రామాల ముఖ్య నాయ కులు,సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు పాల్గొ న్నారు.

## కుమరదేవంలో అంగరంగ వైభవంగా బల్లల పండుగ వేడుకలు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమరదేవం గ్రామంలో రజక యువజన సంఘం ఆధ్వర్యంలో బల్లల పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు,ఈసందర్భంగా గరగ నృత్యాలు,తీన్మార్ డప్పులతో పుర వీధుల్లో ఉత్సాహంగా ఊరేగింపు జరిపి గోదావరి నది కి,వారి ఇలవేల్పు అయినటువంటి బల్లలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈకార్యక్రమంలో రజక పెద్దలు,యువకులు, పిల్లలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శానపల్లిలంక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నందు విద్యార్థులుచే విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు



అయినవిల్లి పిబ్రవరి28 ప్రజాపాలన ప్రతినిధి.:అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం శానపల్లిలంక ప్రభుత్వ పాఠశాల నందు, మంగళవారం సర్ సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు చే విజ్ఞాన శాస్త్రం సైన్స్ ప్రదర్శించారు. విజ్ఞానశాస్త్ర ప్రదర్శన లేదా సైన్స్ ఫెయిర్ అనగా సాధారణంగా పోటీదారులు వారు సృష్టించిన విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు, నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీ. అని విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలల లోని విద్యార్థులు విజ్ఞాన, లేదా సాంకేతిక కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తాయి. ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదికని. ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుంది, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా పీడ్ బ్యాక్ గా ఉంటుంది. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగు తుంది అనీ, అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుంది. ఇది సందర్శించిన వారికి విజ్ఞానశాస్త్రం ఏమిచేయగలదో అర్థమవుతుంది అని ఈరోజు మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల శానపల్లి లంక నందు, ప్రధానోపాధ్యాయులు జి. వెంకటేశ్వరరావు అధ్యక్షతన సర్ సి.వి.రామన్ జన్మదినం (జాతీయసైన్సు దినోత్సవం) సంధర్భముగాఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. 3 నుండి 10 వ తరగతి వరకు విద్యార్ధిని విద్యార్థులు తయారు చేసిన సైన్సు పరికరములను సైన్స్ ఫేర్ లో ప్రదర్శించి వీటిలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగములుగా విభజించి, ఉత్తమంగా ప్రదర్శించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, పాల్గొన అందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఆర్.విరమణరావు, ప్రసాద్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు టి. శ్రీనివాసరావు, డి రామారావు శ్రీమతిమోనిక్ జ్యోతి మొదలగు వారు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ బీసీల ద్రోహి - టీడీపి బీసీ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 28. (ప్రజాపాలన ప్రతినిధి.):పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన, తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్ మీద దాడి జరిగిందని, ఇదే నెల 21వ తేదీన, టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మున్నా రాంబాబు కుటుంబంలో జరిగిన ఓణీల ఫంక్షన్ రోజున, ఫ్లెక్సీలు చించడం, ఫ్లెక్సీలు తగలబెట్టడం జరిగిందని,ఇదే నెల 24వ తేదీన, కారంపూడి మండలం, మిరియాల గ్రామం, బత్తుల ఆవులయ్యా కు సంబంధించిన ట్రాక్టర్ మీద మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి నీ టాక్టర్ మీద ఊరేగించడం జరిగిందని, ఆయన ఊరేగిన ట్రాక్టర్ ను అర్ధరాత్రి తగలబెట్టారని, ఇదే నెల 27వ తేదీన, నరసరావుపేట పార్లమెంట్ టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల నాగేశ్వరావుపై పట్టపగలు ఉదయం సుమారు 7 గంటల సమయంలో, కారంపూడి నడిబొడ్డున రాడ్లతో దాడి చేశారని, అలాగే నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలో 25 సంవత్సరాలు పైన, కాంగ్రెస్, తెలుగుదేశం ఇరు పార్టీలకు చెందిన వారు మహాశివరాత్రి రోజున ప్రభలు నిర్మించుకొని కోటప్పకొండకు వెళ్తారని, ప్రశాంతంగా ఉన్న గ్రామంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన నుండి గొడవలకు పాల్పడుతుందని, ఇటీవల కెసానుపల్లి గ్రామస్తులు ఏడుకొండలు, శ్రీనివాసరావు, ఆదేమ్మ పై తప్పుడు కేసులు పెట్టారని, నాలుగేళ్లలో కెసానుపల్లి గ్రామంలో ఉన్న బీసీలపై ఇప్పటికే మూడుసార్లు ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టారని, నరసరావుపేట పార్లమెంటుతో పాటు రాష్ట్రంలో ఎక్కడ చూసినా బీసీలపై దాడులు జరుగుతున్నాయని, 2024లో జరగబోయే ఎన్నికల్లో బీసీల సత్తా చూపిస్తామని, ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయకుండా, రాజారెడ్డి రాజ్యాంగ అమలు చేస్తు, బీసీల ద్రోహిగా జగన్ పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపి బీసీ సెల్ అధ్యక్షులు మున్న రాంబాబు, జనరల్ సెక్రెటరీ ఓర్స్ ఆనంద్, నరసరావుపేట నియోజకవర్గం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు తిరుమల కొండ నరసింహారావు, నరసరావుపేట మండలం టిడిపి బీసీ సేల్ అధ్యక్షులు పుచ్చకాయల బసవేశ్వర రావు, నరసరావుపేట మండలం టిడిపి బీసీ సెల్ సెక్రెటరీ అనుముల శ్రీనివాసరావు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు, నరసరావుపేట పట్టణ బీసీ సెల్ కమిటీ సభ్యులు దేశీ బోయిన శ్రీనివాసరావు, పట్టణ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ వేముల పాండురంగారావు, రజక కమిటీ కన్వీనర్ ఫణిదం బోసు బాబు, మండల బీసీ కార్యదర్శి ఏ మల్లికార్జున చారి, టిడిపి బీసీ సెల్ నాయకులు కే సంజీవరావు, మాచర్ల నియోజకవర్గం జమ్మలమడక మాజీ సర్పంచ్ మున్నవా కోటేశ్వరరావు, తగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ పునః ప్రతిష్టాపన ఉత్సవాలు





నరసాపురం, ఫిబ్రవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొలువై ఉన్న కుమ్మరివీధి కోదండ రామాలయ పునః ప్రతిష్టాపన ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండవరోజు మంగళవారం విఖనస స్తోత్ర పారాయణం, దేవతాభ్యనుజ్ఞ, విష్వక్షేణ, పుణ్యాహావాచన, కలశారాధన, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు, ప్రధాన హోమాలు, చుతుర్వేద పారాయణ తదితర పూజలను వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సిద్ధాంతి అనిల్ కుమారాచార్యుల శిష్య బృందం మంత్రోచ్చారణల నడుమ కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి శిరీష యతిరాజ రామ్మోహన్ నాయుడు, కొండా జయలక్ష్మి శ్రీధర్, సుప్రియ అయ్యప్ప దంపతులు స్వామివార్లకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ ప్రముఖులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని వేద కార్యక్రమాలలో పాలుపంచుకొని స్వామివార్ల తీర్థప్రసాదాలను స్వీకరించారు. రామపద్య గానాన్ని చేగొండి సత్యనారాయణ మూర్తి, రామ గేయ గానాన్ని ప్రముఖ చలన చిత్ర కవి చేగొండి అనంత శ్రీరామ్, సనాతన ధర్మ భక్త గీతాలాపనను గజల్ శ్రీనివాస్ లు ఆలపించారు. ఈ కార్యక్రమాలకు విశేష అతిథిగా సబ్ కలెక్టర్ సూర్యతేజ పాల్గొని ఆధ్యాత్మిక, సామాజిక సేవలు అందిస్తున్న కొవ్వలి రామ్మోహన్ నాయుడును అభినందించారు. స్వామి వారి గర్భాలయం, అంతరాలయాలను నిర్మించి రామాలయ అభివృద్ధికి సహకరించిన కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు సేవలను అభినందించారు. అనంతరం సబ్ కలెక్టర్ సూర్యతేజ, గజల్స్ శ్రీనివాస్, అనంత శ్రీరామ్, చేగొండి సత్యనారాయణ మూర్తులను ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వాహకులు చేగొండి రామకృష్ణ భాస్కరరావు జమిందార్, పాలంకి వరప్రసాద్, కోటిపల్లి ప్రభాకర్, నంద్యాల బాబు, అధికారి సతీష్, కోటిపల్లి ఆనందరావు, గుడివాడ ప్రభాకరరావు, శేట్ విమల్ కుమార్ జైన్, మాదిరెడ్డి ఆనంద లక్ష్మణస్వామి, కనగళ్ళ అనంత సత్య వెంకట సుబ్బారావు, కావలి ఆదినారాయణ (శేషు), కోటిపల్లి సత్యనారాయణ (దొర), కడియం అప్పలాచారి, కోట్ల రామ్ కుమార్, సంకు భాస్కరనాయుడు, ఘంటా సత్యనారాయణ, అనుపోజు దుర్గారత్నకుమార్, మాడభూషి విజయసారధి, వర్రే లక్ష్మణరావు తదితరులు పర్యవేక్షించారు.

## వైకాపా పార్టీ చేస్తున్న అభివృద్ధి-సంక్షేమం చూసి పార్టీలోకి చేరికలు

### పలువురు వైకాపాలోకి చేరిన నాయకులు



జి. కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజాపాలన న్యూస్):మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా,రెడ్డిగూడెం మండలం,మద్దులపర్వ గ్రామంలో వైకాపా పార్టీ చేస్తున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలను చూసి పలువురు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు గుంజి సురేష్,గుంజి గోపరాజు,యరబోయిన రాంబాబు,గొల్లపూడి గోపి,తదితరులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగానే మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ప్రతిపక్ష పార్టీ నాయకులకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కుల-మతలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని,అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి అడుగు జాడల్లో మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ నాయకత్వంలో నీతివంతమైన పరిపాలన అందిస్తున్నారని,అందుకనే మేము ప్రతిపక్ష పార్టీని వీడి,వైకాపాలో చేరినట్లు వాళ్ళు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సత్వరమే నీటిని వదిలి రైతాంగాన్ని ఆదుకోవాలి: శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి:నియో జకవర్గ జగ్గయ్యపేట మండలంలో గండ్రాయి, మల్కా పురం గ్రామాలు మరియు వత్సవాయి మండలంలో మంగొల్లు గ్రామాలలో టిడిపి జాతీయ కోశాధికారి %డ% జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు రైతు సంఘం నాయకులు,రైతులతో కలిసి బ్రాంచి కెనాల్ పై పర్య టించి పంటలను పరిశీలించారుఈ సందర్భంగా తాత య్య మాట్లాడుతూసాగునీరు అందించి రైతులను ఆ దుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నా రు. షెడ్యూల్ ప్రకారం వాటర్ను రిలీజ్ చేయలేకపో వ డం వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ ని యోజకవర్గంలో మొక్కజొన్న,మిర్చి, వరి, రైతులు వి పరీతంగా దెబ్బతిన్నారన్నారు రెండు రోజులలో పూ ర్తిస్థాయిలో నాగార్జునసాగర్ డివిఆర్ కెనాల్ నుంచి నీరు అందించి ఈ రైతాంగాన్ని కాపాడాలి కాపాడని పక్షంలో తెలుగుదేశం పార్టీ తదుపరి కార్యక్రమం తీసు కొని రైతులకు నీరు అందించే వరకు పోరాటం చేస్తా మని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొఠారి సత్యనారాయణ ప్రసాద్, వడ్ల మూడి రాంబాబు, గడ్డం ఏసుబాబు, కానూరి కిషోర్ బాబు, గోళ్ళ నరసింహారావు, మడ్డి వెంకట కృష్ణ మరి యు రైతులు రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత ను మర్యద పూర్వంగా కలిసిన నిడుముక్కల శివశంకరరావు



జి.కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజా పాలన న్యూస్ ):ఇబ్రహీంపట్నంకు చెందిన నిడుముక్కల శివశంకరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులుగా నియమితులైన సందర్భంలో భాగంగా మంగళవారం ఆయన ఐతవరంలోని మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ను మర్యాద పూర్వంగా కలిశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత బీసీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా నిడుముక్కల శివశంకరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించి,అభినందించారు. ఈ సందర్భంగానే నిడు ముక్కల శివశంకరరావు మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో మైలవరం నియోజకవర్గంలో బీసీల్లోని అన్ని కులాలకు సముచిత న్యాయం కల్పిస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బీసీలలో మరింత బలోపేతం కోసం కృషి చేస్తాన్నారు. తనకి ఈ పదవి రావడానికి కృషి చేసిన శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీకాళహస్తి మండలం కావగున్నెరి పంచాయతీ ఇసుగుంట గ్రామంలో రాములవారి మందిరం వద్ద గ్రామస్తులతో బొల్లినేని జగన్నాథం నాయుడు గ్రామ పెద్దలతో సమావేశమై రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నాకు మీ సహాయ సహకారాలు మీ ఆశీర్వాదాలు నాకు అందించండి అని కోరడం జరిగింది అందుకు గ్రామస్తులు ఏకీభవించి తప్పక సహాయం చేస్తాము నీ వెన్నంటి ఉండి నీ గెలుపులో భాగస్వామ్యం అవుతాము అని హామీ ఇచ్చారు

## ఘనంగా టైలర్స్ డే




కారంపూడి... ఫిబ్రవరి28...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని టైలర్స్ డే సందర్భంగా మండల టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి చెక్ పోస్ట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ మస్తాన్ మాట్లాడుతూ 1810 ఫిబ్రవరి 28న అమెరికాలోని ఫ్యాన్సర్ చెట్ల రాష్ట్రంలో విలియమ్స్ హైవే కుట్టు మిషన్ తయారు చేసే ప్రపంచానికి అందించారని ప్రస్తుతం దుస్తులు కుట్టే టైలర్లకు జీవనం భారమైందని ప్రభుత్వం వారు ఆదుకొని సరైన ఉపాధి కల్పించాలని కొట్టి పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు ప్రభుత్వం చేదోడు పథకం ద్వారా టైలర్ షాపులు ఉన్న వారికి మాత్రమే లబ్ధి పొందుతున్నారని షాపులోని వర్కర్స్ కూడా ఈ పథకం వర్తించేలాగా చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి కొండా నాయక్, బి శంకర్, భోజనం శ్రీను, ఎస్.కె నజీర్, వలి ,ఎం వెంకటేశ్వర్లు, గొల్లపల్లి సైదా, బాజీ ,సైదా, టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గాయంవారిపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



పొన్నూరు ఫిబ్రవరి28( ప్రజాపాలన ప్రతినిధి) :పొన్నూరు మండలం గాయం వారి పాలెం గ్రామం సచివాలయం దగ్గర మంగళవారం మన్నవ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొని రోగులకు రక్త పరీక్షలు, ఈసీజీ,గుండె జబ్బు తదితర రోగాలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన దీర్ఘకాల రోగులకు మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సిఫార్సు చేశారు. ఏఎన్ఎం రాణి, భాస్కర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పందులను తరలించండి మహాప్రభో !..: నివాసితుల ఆవేదన



జి.కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజా పాలన న్యూస్):మండల కేంద్రమైన జి.కొండూరులో గవర్నమెంట్ హాస్పటల్ వెళ్లే దారిలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ స్వైర విహారం చేస్తుండటంతో,నివాసితులు పందులను తరలించి మమ్ములను ఆదుకోవాలి మహాప్రభో అని వేడుకుంటున్నారు. ఈ పందుల స్వైర విహారంతో అనేక అంటూ వ్యాధులు ప్రభావితం అవుతాయేమోని, భయపడుతూ ఉన్నామని, నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందులు ఇండ్ల ఆవరణల్లో వంటపాత్రలను దుర్గంధం చేస్తున్నాయని,తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నడవాలంటే చిన్నపిల్లలు జంకుతున్నారని ఆరోపిస్తున్నారు. నిత్యం అనేక మంది రోగులు గవర్నమెంట్ హాస్పిటల్ కు ఇదే దారిలో వెళ్లే క్రమంలో పందులు గుంపులు,గుంపులుగా స్వైర విహారం చేస్తుంటే భయపడుతూ,వేళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని,ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పందులు బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నివాసతులు కోరుతున్నారు.

# పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: సంస్కరణలతో కూడిన విప్లవాత్మకమైన మార్పులతో, పారదర్శకమైన సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఫణిదం గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులను, నాయకులను పార్టీని, గృహసర్దులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పనిచేసి గత మూడేళ్లలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరత ఉందన్నారు. మార్చి నెల 18వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లే కార్యక్రమం కొనసాగుతుందని అందుకు అందరు సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని మీరు గమనించాలన్నారు. ప్రజలకు ఇదే మీరు వివరించాలన్నారు. కలవకపోతే గెలవలేమనుకొని కలిసికట్టుగా వస్తున్న ప్రతిపక్షాలకు సంక్షేమ సైన్యం తగిన బుద్ధి చెప్పాలన్నారు. గృహ సారధులు, కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు ఇంత పటిష్టమైన వ్యవస్థ మనకు ఉందని దీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఫణిదం, అబ్బూరు, భీమవరం,లక్కరాజుగార్లపాడు గ్రామాల నుంచి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. కార్యక్రమములో రూరల్ మండలం కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర రెడ్డి, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, సర్పంచ్ యామారపు బుల్లిబాబు, ఎంపీటీసీలు పల్లెపోగు రాహేలమ్మ,సుంకరి ఇన్నెమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ చిలక జైపాల్, రాజుపాలెం మండల కన్వీనర్ ఏపూరి శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ముప్పాళ్ల నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి,రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, సిరిగిరి గోపాలరావు, మక్కెన అచ్చయ్య, పంచమర్తి అప్పారావు, బొడ్డు నాగేశ్వరరావు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంలో మండలాన్ని అభివృద్ధి చేయాలి



సర్వసభలో మాట్లాడుతున్న ఎంపీపీ

ప్రజా పాలన ఫిబ్రవరి 28 గోకవరం: ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో మండల అధ్యక్షురాలు సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గుమ్మల దొడ్డి ఎంపీటీసీ మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో దోమలు ఎక్కువగా ఉన్నాయని ఈ దోమల నివారణకు దోమల ముందు చేయాలన్నారు మండలంలో ప్రతినెల రెండవ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధి నివారణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రతినెల కంటి వెలుగు పరీక్షలు జరుగుతున్నాయని ఏప్రిల్ నెల రెండవ దశ పరీక్షలు జరుపుతున్నామని గోకవరం ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీనికి అవసరమైన పరీక్షలు ప్రసవాలు గైనకాలజిస్ట్ వనజాక్షి ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. మండలంలో 20 రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందజేస్తున్నామని వ్యవసాయక అధికారి రాజేశ్వరి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీటి పథకాలు పూర్తి కాలేదని దీని వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఎంపీటీసీలు అన్నారు. మండలంలో పశువులకు చేయూత పథకం అమలు చేస్తున్న విధానాన్ని ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని పలువురు ఎంపీటీసీలు కోరారు. మండలంలో వైయస్సార్ గృహ నిర్మాణం పథకం కింద 915 ఇల్లు సేంక్షన్ అయ్యాయని లబ్ధిదారులు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయంతో నిర్మాణాన్ని పూర్తి చేయాలని హౌసింగ్ ఏ.ఈ కోరారు కొత్తగా నిర్మిస్తున్న గృహాలకు. కరెంటు స్తంభాలు వేయాలని. పలువురు ఎంపీటీసీలు ఎంపీపీ మండల సమావేశంలో విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మూర్తి జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ మండల కన్వీనర్ పాటి రాంబాబు వైస్ ఎంపీపీలు మాడికి మైనర్ బాబు గోకాడ చిట్టిబాబు పలువురు ఎంపీటీసీలు సర్పంచ్ లు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ప్రభుత్వమే-వైసీపీ ప్రభుత్వం



జి.కొండూరు:ఫిబ్రవరి 28:(ప్రజా పాలన ):గొల్లపూడిలో రైతు భరోసా కేంద్రాల వద్ద వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్, ఇటీవల పంటలు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమం భాగంగా మంగళవారం మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అలాగే కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు,ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, హాజరయ్యారు. ఈ సందర్భంగానే మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,మైలవరం డివిజన్ పరిధిలోని 29,548 మంది రైతులకు 6.33కోట్ల రూపాయలు, అలాగే ఎన్టీఆర్ జిల్లాలో 1,34,338 మంది రైతులకు 29.33కోట్ల రూపాయలను మూడో విడతగా వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే స్వంత భూములను కలిగిన రైతులతో పాటు,కౌలు రైతులకు, అసైన్ భూములు,దేవాలయ భూములు,అటవీ భూములు సాగు చేస్తున్న రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేస్తున్నట్లు వసంత తెలిపారు. మాండూస్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన 156 మంది రైతులకు 18.82 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. రైతులకు ఏటా 12,500 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని, అలాగే ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నారని,దానికి మించి ప్రతి ఏడాది 13,500 రూపాయలు చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. 2022 డిసెంబర్‌లో మాండూస్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వ్యవసాయ, ఉద్యానవన రైతులకు రబీ సీజన్ ముగియక ముందే వారి ఖాతాల్లో ఇన్ పుట్ సబ్సీడీని జమ చేస్తున్నట్లు,వైసీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. రైతుల గుండెల్లో ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. దేశ ఆర్థిక సుస్థిరతకు రైతన్న పాత్ర ఎంతో ముఖ్యమని,దేశంలో ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు వస్తున్నప్పటికీ రైతుల శ్రమ ఫలితంగా అన్నింటినీ అధిగమిస్తున్నట్లు వెల్లడించారు. ఇంతటి ప్రాధాన్యత కలిగి ఉన్న వ్యవసాయ రంగానికి ఊతమిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని,రైతులకు ఉచిత విద్యుత్, వైఎస్సార్ జలకళ కింద బోర్లు వేయిస్తున్నట్లు, అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనం నాటిన రోజు నుంచి వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించే వరకూ అన్ని సేవలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా -పిఎం కిసాన్ మూడో విడత ప్రారంభోత్సవ కార్యక్రమంలోఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ ఫిబ్రవరి 28 ప్రజా పాలన ప్రతినిధి: గొల్ల పూడి రైతు భరోసా కేంద్రం లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైయస్సార్ రైతు భరోసా -పిఎం కిసాన్ మూ డో విడత ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసన మండ లి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మైల వరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని రైతు భరోసా మ రియు ఇన్ పుట్ సబ్సిడీ నమూనా చెక్కులను పంపి ణీ చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు భ రోసా కల్పించాలన్న ఏకైక లక్ష్యంతో నాలుగేళ్లుగా ఎ న్ని కష్టాలు ఎదురైనా చెప్పిన సమయానికి చెప్పిన ట్లుగా ఠంచనుగా రైతు భరోసా- పిఎం కిసాన్ అంది స్తూ వస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్ర భు త్వంగా ఘనత సాధించిందన్నారు, అదేవిధంగా దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రకృతి వైపరీత్యాల వ ల్ల పంటలు నష్టపోయిన రైతన్నలకు ఏ సీజన్లో జరిగి న పంట నష్టానికి ఆక్సిజన్ ముగిసే లోగానే పరిహారం అందిస్తున్న ఘనత వైయస్ జగన్ కే దక్కిందన్నారు, గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు రైతుల వెన్ను విరిచి వారిని మోసాలకు గురి చేస్తూ వ్యవసాయం దండగ అంటూ మాట్లాడితే, నేడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతును రారాజుగా చేసే విధంగా వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతుకు అం డగా నిలిచారని కొనియాడారు, రైతులకు మచి చేస్తు న్న ప్రభుత్వం ఏదో అన్నదాతలకు తెలుసని చెప్పారు, మూడో విడత వైయస్సార్ రైతు భరోసా -పిఎం కిసాన్ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో 1,34,338 మంది రైతులకు 29,33,56,000/- (29 కోట్ల 33 లక్షల 56 వేలు) పం పిణీ చేయడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో సెం ట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, తా తినేని పద్మావతి, గౌతమ్ రెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మ న్లు, డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఫిబ్రవరి 28 ప్రజాపాలన ప్రతినిధి:పట్టణం లోని శాసనసభ్యుల వారి కార్యాలయంలో జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలపై పలు శాఖల అధికారు లతో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వ హించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రా ష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు వారి వారి గ్రా మాల్లోనే ఉచితంగా ఇళ్ల స్థలాలు అందజేయడంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహకారం కూ డా అందిస్తున్నారని తెలిపారు, ప్రతి పేదవాడికి సొం త ఇల్లు ఉండాలనే ముఖ్యమంత్రి ఆశయానికి అను గుణంగా అధికారులు కూడా సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు, జగనన్న కాలనీలలో ఇ ల్లు నిర్మించుకున్న మరియు నిర్మించుకునే లబ్ధిదారు లకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని వస తులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ముఖ్యంగా లబ్ధిదారులకు కరెంటు మీటర్ల అందజేయడంలో ఎ లక్ట్రిసిటీ అధికారులు జాప్యం చేయకుండా త్వరిత గతిర మీటర్లు అందజేయాలన్నారు, స్థానికంగా బోర్లు ఏర్పాటు చేసేందుకు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్య లు తీసుకోవాలన్నారు, అదేవిధంగా ఇల్లు నిర్మించుకు న్న లబ్ధిదారులకు బిల్లుల మంజూరు విషయంలో ఇ టువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు డేటాను అప్డేట్ చేయాలన్నారు, సొంత స్థలంలో హౌసింగ్ స్కీ మ్ కింద ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు కూడా ప్ర భుత్వం అందజేస్తున్న ఇనుము -ఇసుక- సిమెంటు తదితర అంశాలలో ఖచ్చితమైన చర్యలు పాటించా లని కోరారు, జగనన్న కాలనీలను మోడల్ కాలనీలు గా తీర్చిదిద్దే బాధ్యత అధికారులపై ఉందన్నారు, ప్ర భుత్వం చేస్తున్న మంచి పనులకు అధికారులు సమ న్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ -హౌసింగ్ అధికారులు- ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పా ల్గొన్నారు

## వేగంగా పవన్ - సాయి తేజ్ మూవీ షూటింగ్!



స్టార్ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ లు ప్రధాన పాత్రల్లో నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం లో ఒక సినిమా తెరకెక్కుతున్న సంగతి అందరికీ తెలిసిందే. తమిళం లో సూపర్ హిట్ అయిన వినొదయ సీతం చిత్రానికి ఇది అధికార రీమేక్. అంతేకాక తమిళం లో డైరెక్ట్ చేసిన సముద్ర ఖని, తెలుగు లో కూడా డైరెక్ట్ చేయడం విశేషం.ఈ చిత్రం కి సంబంధించిన షూటింగ్ షురూ అయిన సంగతి అందరికీ తెలిసిందే. చిత్ర యూనిట్ విరామం లేకుండా, వేగవంతం గా షూటింగ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ఒక పోస్ట్ చేయడం జరిగింది. డైరెక్టర్ సముద్ర ఖని యాక్షన్ మోడ్ లో ఉన్నట్లు ఒక ఫోటో షేర్ చేశారు. తుఫాన్ లాంటి అప్డేట్స్ సిద్ధం గా ఉన్న విషయాన్ని వెల్లడించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, తన మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో చేస్తున్న చిత్రం కావడం తో ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి.

## శ్రీవిష్ణు "సామజవరగమన" గ్లింప్స్!




టాలీవుడ్ యంగ్ హీరో శ్రీ విష్ణు హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వం లో తెరకెక్కుతున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ సామజవరగమన. ఈ చిత్రం కి సంబంధించిన గ్లింప్స్ ను నేడు మేకర్స్ రిలీజ్ చేయడం జరిగింది. 33 సెకండ్ల ఈ గ్లింప్స్ ఆసక్తికరం గా, ఫన్ రైడ్ గా సాగింది. శ్రీ విష్ణు కి లవ్ లో కొత్త ప్రాబ్లం ఉన్న విషయాన్ని వీడియో లో వెల్లడించారు. అయితే గ్లింప్ తోనే సినిమా పై ఆసక్తి పెంచేశారు మేకర్స్. ఈ చిత్రం లో రెబా మోనికా హీరోయిన్ గా నటిస్తుండగా, జాన్, నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘుబాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. %ాఖ% ఎంటర్ టైన్మెంట్స్ మరియు హాస్య మూవీస్ పతాకాల పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు.

## బాలయ్య సినిమా పై ఇంట్రెస్టింగ్ అప్ డేట్




నందమూరి బాలకృష్ణ – సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలయికలో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా తెలంగాణ నేపథ్యంలో ఓ భారీ యాక్షన్ మూవీగా రాబోతుంది. పైగా ఈ సినిమాలో బాలయ్య పూర్తిగా తెలంగాణ మాండలికంలో డైలాగ్ లు చెప్పబోతున్నారు. అలాగే బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉంటుందని, ముఖ్యంగా 60 ఏళ్ల వ్యక్తిగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ అదిరిపోతోందని టాక్ నడుస్తోంది.ఇక కథ విషయానికి వస్తే.. ముప్పై ఏళ్ల వయసులో ఆవేశంలో చేసిన గొడవల కారణంగా హీరోకి 14 ఏళ్లు శిక్ష పడుతుందట. అలా జైలు నుంచి అరవై ఏళ్ల వయసులో విడుదలైన హీరో జీవితంలో చోటు చేసుకునే సంఘటనల ఆధారంగా ఈ సినిమా సాగుతుందట. బాలయ్య క్యారెక్టర్ వెరీ పవర్ ఫుల్ గా ఉన్నప్పటికీ.. మరోవైపు ఆ పాత్ర తాలూకు ఆలోచనలు, యాక్టివిటీస్ వెరీ ఫన్నీగా సాగుతాయట. మొత్తానికి అనిల్ – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి.

## ప్రభాస్ సినిమా పై క్రేజీ డైరెక్టర్ సంచలన కామెంట్స్!




రెబల్ స్టార్ ప్రభాస్ కోసం 'అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్' దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఓ కథ రాస్తున్న సంగతి తెలిసిందే. ఒక బాలీవుడ్ పోర్టల్‌కి తన తాజా ఇంటర్వ్యూలో సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. ప్రభాస్‌తో తాను చేయబోయే తర్వాత చిత్రం పై ఎన్ని అంచనాల ఉన్నాయో తనకు తెలుసు అని సందీప్ వెల్లడించాడు. అందుకే, తను ప్రభాస్ కోసం బలమైన మరియు ప్రతిష్టాత్మకమైన స్క్రిప్ట్ ను రాస్తున్నాను అని సందీప్ రెడ్డి వంగా చెప్పారు. గతంలో కూడా ప్రభాస్ తో చేయబోయే సినిమా గురించి సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. 'ప్రభాస్ తో 'రా అండ్ పవర్‌ఫుల్ యాక్షన్ సినిమా చేయాలనే తన ఉద్దేశాన్ని సందీప్ వెల్లడించాడు. ఇప్పుడు, కూడా ప్రభాస్ కోసం పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ స్క్రిప్ట్ రాస్తున్నట్లు సందీప్ రెడ్డి తెలియజేశాడు. మరి ప్రభాస్‌ని అలాంటి సెటప్‌లో చూస్తే తప్పకుండా రిఫ్రెష్‌గా ఉంటుంది. ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

## మహేష్ 28.. ఆ వార్తలు పూర్తిగా ఫేక్ అట ?




సూపర్ స్టార్ మహేష్ బాబుతో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న మహేష్ 28వ మూవీ పై సూపర్ స్టార్ ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ లో కూడా భారీ స్థాయి అంచనాలు నెలకొని ఉన్న సంగతి తెలిసిందే. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ మూవీని హారికా హాసిని క్రియేషన్స్ వారు భారీ స్థాయిలో నిర్మిస్తుండగా థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ ఫ్యామిలీ యాక్షన్ కమర్షియల్ ఎంటర్టైనర్ లో రమ్య కృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతి బాబు, హైపర్ ఆది వంటి వారు కీలక పాత్రలు చేస్తుండగా పీఎస్ వినోద్ ఫోటోగ్రఫీ అందిస్తున్నారు.అయితే విషయం ఏమిటంటే, ఈ మూవీ లోని ఒక ముఖ్య పాత్ర కోసం బాలీవుడ్ నటి భూమి ఫడ్నేకర్ ని తీసుకుంటున్నారు అంటూ కొద్దిరోజులుగా పలు మీడియా మాధ్యమాల్లో కథనాలు ప్రచారం అవుతున్నాయి. అయితే ఈ విషయమై మహేష్ 28 టీమ్ నుండి అందుతున్న న్యూస్ ప్రకారం ఆ వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదని తెలుస్తోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి పక్కాగా ఆగష్టు 11న విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## టైటిల్ కాన్సెప్ట్ పోస్టర్ తో వచ్చిన 'మంగళవారం'




దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'మంగళవారం'. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం, 'A క్రియేటివ్ వర్క్స్ పతాకంపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోరూపొందుతున్న చిత్రమిది. ఈ రోజు టైటిల్ వెల్లడించడంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ "కాన్సెప్ట్ బేస్డ్ చిత్రమిది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ సినిమా. 'మంగళవారం' టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమా చూస్తే తెలుస్తుంది. సినిమాలో 30 పాత్రలు ఉన్నాయి. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుంది. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే" అని అన్నారు. నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం మాట్లాడుతూ "మాది పాన్ ఇండియా సినిమా కాదు, సౌత్ ఇండియన్ సినిమా. 'ఆర్ఎక్స్ 100'తో అజయ్ భూపతి ఆడియన్స్‌ను ఎలా సర్‌ప్రైజ్ చేశారో, ఈ సినిమాతోనూ అదే విధంగా సర్‌ప్రైజ్ చేస్తారు. కాన్సెప్ట్ %ం% కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటాయి. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించాం. నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని చెప్పారు.



## కమల్ కి విలన్ ఆ తెలుగు కమెడియనే!

విజువల్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ భారతీయుడు 2. ప్రస్తుతం చెన్నైలో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఐతే, ఈ సినిమాలో టాలీవుడ్ కమెడియన్ వెన్నెల కిశోర్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. భారతీయుడు 2లో వెన్నెల కిశోర్ నెగటివ్ రోల్‌లో కనిపించనున్నా డని టాక్. వెన్నెల కిశోర్ పాత్ర గురించి ఇంకా అదనపు వివరాలు తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే. ఇక ఈ సినిమాలో ఇంటర్వెల్ లో కమల్ హాసన్ నటన సినిమాకే హైలైట్ గా నిలుస్తోందట. కాగా ఇప్పటికే చాలా వరకు షూటింగ్ జరుపుకున్న 'భారతీయుడు 2'లో కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే రకుల్ ప్రీత్ సింగ్ కూడా మరో కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే ప్రియా భవానీ శంకర్, బాబీ సింహా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్న ఈ భారతీయుడు 2 రన్ టైం 3 గంటలకు పైనే నిడివి ఉండే అవకాశం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శంకర్ ఈ నిడివి ని కూడా తగ్గించే పనిలో ఉన్నారట.

## క్రాంతికి రామ్ చరణ్ సినిమా ?



క్రేజీ డైరెక్టర్ శంకర్ – మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా ఆర్‌సి15. రామ్ చరణ్ కెరీర్లో 15వ సినిమాగా ఇది తెరకెక్కుతుంది. ఐతే, తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ పై కొత్త అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమాని 2024 సంక్రాంతికి థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తునట్టు టాక్ నడుస్తోంది. ఐతే, ఈ వార్త పై ఇంతవరకూ ఎలాంటి అధికారిక అప్ డేట్ లేదు.ఇక ఈ సినిమా పీరియాడిక్ పొలిటికల్ డ్రామా. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. వెరీ స్టైలిష్ లుక్ లో విభిన్న శైలితో చరణ్, ఈ సినిమాలోనే ప్రధాన హైలైట్ గా నిలుస్తాడట. పైగా ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్ స్టైలిష్ గా కనిపిస్తాడట.ఐతే ఈ సినిమాలో ఓ విప్లవ నాయకుడి పాత్ర ఉందని, ఈ పాత్ర చరణ్ పాత్రకు గురువు పాత్ర అని.. పోరాటం ద్వారానే దేశంలో అవినీతిని తరిమి కొట్టవచ్చు అని నమ్మి, అది ఆచరణలో పెట్టే నాయకుడు పాత్ర అని.. ఈ పాత్ర కోసం ఓ సీనియర్ హీరో కనిపించే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com